

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 18, మార్చి 2026 | 16 పేజీలు


## నర్మెట్టలో 20 నుంచి
# రైతు మహోత్సవం

### 22న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం!

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా, సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మె ట్టవేదికగా ఈ నెల 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఖరైతు మహోత్స వంఖి నిర్వహించనున్నారు. ఈ వేడుకకు సంబంధించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారిక ప్రకటన **2లో**



# డీజిల్ బిల్లుల దూకుడు




**20 నుంచి 70 లక్షలకు చేరిన బిల్లులు...!**

**అసాధారణ పెరుగుదల**

**తెరపైకి "అధికారి అనుచరుడు"**

**బల్దియాలో డీజిల్ మంటలు - పార్ట్3**

**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:** నగరపాలక సంస్థలో డీజిల్ వినియోగం చుట్టూ ప్రస్తుతం పెను వివాదం నెలకొంది. కేవలం రెండేళ్ల వ్యవధిలో ఇంధన బిల్లులు ఏకంగా మూడు రెట్లు పెరగడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అవినీతి నీడలు కమ్ముకున్న ఈ వ్యవహారంలో ఓ అధికారి, రాజకీయ నాయకుడి అనుచరుడి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. 2020 ఏప్రిల్ నెలలో సుమారు రూ.20 లక్షల పరిధిలో ఉన్న డీజిల్ బిల్లులు, 2022 ఆగస్టు నాటికి రూ.70 లక్షలకు పైగా చేరినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.తక్కువ కాలంలోనే ఇంత భారీగా ఖర్చులు పెరగడం వెనుక కారణాలేమిటి అన్నది ఇప్పుడు ప్రధాన చర్చగా మారిందనే చెప్పుకోవచ్చు.. **2లో**


2లో

# కన్నీరు పెడుతున్న భూమిపుత్రులు

### అభివృద్ధి కాలువలో అన్నదాతల భవిష్యత్తు ప్రశ్నార్థకం

**భీమారం, ప్రభాతవార్త :** అభివృద్ధి పేరిట నిర్మిస్తున్న సాగునీటి కాలువలు ఒకరికి సాగునీటిని అందిస్తే.. అదే కాలువ నిర్మాణం కోసం భూములిస్తున్న అన్నదాతల జీవితాల్లో మాత్రం చీకట్లు నింపుతున్నాయి. అభివృద్ధి బాటలో సాగు నీటి కాలువలు రావడం సంతోషించదగ్గ విషయమే అయినా, ఆ కాలువ కోసం తమ సర్వస్వాన్ని ధారపోస్తున్న రైతుల కన్నీళ్లు నేడు పాలకులకు, అధికారులకు వినిపించాల్సి న అవసరం ఏర్పడింది. కోరుట్ల డివిజన్లోని భీమారం మండలంలోని కలికోట సూరమ్మ చెరువు ప్రధాన కుడి కాలువ నిర్మాణానికి సంబంధించి మంగళవారం మన్నెగూడెం రైతు వేదికలో రెవెన్యూ శాఖ నిర్వహించిన అవగాహన సదస్సులో రైతుల ఆవేదన కట్టలు తెంచుకుంది. అవగాహన సదస్సు, కేవలం ఒక ప్రభుత్వ ఫార్మాలిటీగా కాకుండా, రైతుల బతుకు పోరాటానికి వేదికగా మారింది.



2లో

**సారు.. మా ఊరు మావోయిస్టు అగ్రనేత.. బుక్క సత్తన్న**

# ఉన్నట్టా..? లేనట్టా.. ?

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ఉద్యమాల పురిటిగడ్డ హుజురాబాద్ ప్రాంతంలోనే ఆనాడు మొదటితరం బ్యాచ్లో హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన దేవరకొండ సత్యనారయణ అలియాస్ బుక్క సత్తన్న అలియాస్ రామన్న 1979-80 ప్రాంతంలో 10వ తరగతి హుజురాబాద్లో చదివి ఉత్తీర్ణత పొందిన అనంతరం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐలో చదువుకుంటూ ఆరోజుల్లోనే ర్యాడికల్ స్టూడెంట్ యూనియన్ (ఆర్ఎస్యు) భావజాలానికి ఆకర్షితుడై పెద్దపల్లి ప్రాంత అప్పటి పీపుల్స్ వార్ మొదటితరం నేతలతో పరిచయాలు పెంచుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన చెల్పూర్ సత్యనారయణ ఇంతవరకు చెల్పూర్ ఇంటి మొఖం చూడలేదు.

# కన్నీరు పెడుతున్న భూమిపుత్రులు

## అభివృద్ధి కాలువలో అన్నదాతల భవిష్యత్తు ప్రశ్నార్థకం

**భీమారం, ప్రభాతవార్త :** అభివృద్ధి పేరిట నిర్మిస్తున్న సాగునీటి కాలువలు ఒకరికి సాగునీటిని అందిస్తే.. అదే కాలువ నిర్మాణం కోసం భూములిస్తున్న అన్నదాతల జీవితాల్లో మాత్రం చీకట్లు నింపుతున్నాయి. అభివృద్ధి బాటలో సాగు నీటి కాలువలు రావడం సంతోషించదగ్గ విషయమే అయినా, ఆ కాలువ కోసం తమ సర్వస్వాన్ని ధారపోస్తున్న రైతుల కన్నీళ్లు నేడు పాలకులకు, అధికారులకు వినిపించాల్సిన అవసరం ఏర్పడింది. కోరుట్ల డివిజన్లోని భీమారం మండలంలోని కలికోట సూరమ్మ చెరువు ప్రధాన కుడి కాలువ నిర్మాణానికి సంబంధించి మంగళవారం మన్నెగూడెం రైతు వేదికలో రెవెన్యూ శాఖ నిర్వహించిన అవగాహన సదస్సులో రైతుల ఆవేదన కట్టలు తెంచుకుంది. అవగాహన సదస్సు, కేవలం ఒక ప్రభుత్వ ఫార్మాలిటీగా కాకుండా, రైతుల బతుకు పోరాటానికి వేదికగా మారింది.

### 163 ఎకరాలు.. వందలాది కుటుంబాల జీవనాధారం

కలికోట సూరమ్మ చెరువు కుడి కాలువ నిర్మాణం కోసం మండల పరిధిలో సుమారు 163 ఎకరాల భూమిని సేకరించాలని రెవెన్యూ శాఖ నిర్ణయించింది. కేవలం అంకెల్లో చూస్తే ఇది 163 ఎకరాలే కావచ్చు, కానీ సామాజిక కోణంలో చూస్తే ఇది వందలాది రైతు కుటుంబాల ఉపాధి. తరతరాలుగా మట్టిని నమ్ముకుని, చెమటను చిందించి సాగు చేసుకుంటున్న భూమి ఒక్కసారిగా కళ్ళముందే కనుమరుగవుతుంటే ఆ అన్నదాతల గుండె కోత వర్ణనాతీతం. వ్యవసాయం తప్ప మరో పని తెలియదని, ఉన్న భూమి పోతే రేపు మా పిల్లల భవిష్యత్తు ఏంటి?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

### ఆవేదనలో అంతరార్థం: ఎకరం పోతే.. పది గుంటలైనా వస్తుందా?

సదస్సులో రైతులు లేవనెత్తిన ప్రధానాంశం ఖినష్టపరిహారం మార్కెట్ విలువఖి. ప్రస్తుతం భూముల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. బహిరంగ మార్కెట్లో ఉన్న రేటుకు, ప్రభుత్వం ఇచ్చే పరిహారానికి పొంతన లేకపోవడం రైతులకు శాపంగా మారింది. "మా చేతిలో ఉన్న ఎకరం భూమిని ప్రభుత్వం తీసుకుంటే, ఆ ఇచ్చే డబ్బుతో కనీసం పది గుంటల భూమిని కూడా కొనుగోలు చేయలేము" అన్న ఒక రైతు మాట.. నేటి భూసేకరణ చట్టాల్లోని లోపాలను ఎత్తిచూపుతోంది. ఒక ఎకరం ఉన్న రైతు, పరిహారం తీసుకున్నాక పది గుంటల రైతుగా మారిపోవడం అంటే అది అభివృద్ధి కాదు, అతడిని దారిద్ర్య రేఖలోకి నెట్టడమే. అంటే, భూమిని కోల్పోవడం వల్ల రైతు ఆర్థికంగా కుంగిపోవడమే కాకుండా, తన ఉనికిని కూడా కోల్పోయే ప్రమాదం ఉంది.

### భూమితో విడదీయలేని అనుబంధం

రైతుకు భూమి అంటే కేవలం ఆస్తి కాదు, అది ఒక సెంటిమెంట్. పుట్టినప్పటి నుండి ఆ మట్టితోనే వారి ప్రయాణం. కష్ట సుఖాల్లో తోడున్న ఆ పొలాన్ని వదులుకోవాల్సి రావడం అంటే, కన్నబిడ్డను దూరం చేసుకున్నంత బాధ. వ్యవసాయం తప్ప మరో పని తెలియని ఈ సన్నకారు రైతులు, భూమి కోల్పోయాక నగరం బాట పట్టి కూలీలుగా మారాల్సిన దుస్థితి వస్తుందని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల హామీలు.. ఆచరణలో ఉంటాయా?

సదస్సులో పాల్గొన్న రెవెన్యూ అధికారులు రైతుల నుంచి అభ్యంతరాలు, వినతి పత్రాలు స్వీకరించారు. వీటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, ఈ హామీలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో రైతుకు న్యాయం జరిగేలా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

### రైతుల డిమాండ్లు ఇవే వాస్తవ ధరల నిర్ణయం:

ప్రభుత్వ ధర కాకుండా, ప్రస్తుత మార్కెట్ ధరను పరిగణనలోకి తీసుకుని పరిహారం అందించాలి. భూమి కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను చూపే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. ప్రాజెక్ట్ అవసరమే, కానీ ఆ ప్రాజెక్ట్ కింద ఆయువు పోసుకునే పొలాల కోసం, తమ ప్రాణప్రదమైన భూమిని త్యాగం చేస్తున్న రైతుల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాలి. చివరిగా అభివృద్ధి పనులు జరగాల్సిందే, కాలువలు పారాలి.. పొలాలు పండాలి.. కానీ ఆ అభివృద్ధి రైతును రోడ్డున పడేసేలా ఉండకూడదు. ప్రభుత్వం, యంత్రాంగం మానవీయ కోణంలో ఆలోచించి రైతులకు న్యాయమైన పరిహారం అందించి వారి వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి కోరుట్ల ఆర్డిఓ జివాకర్, భీమారం మండలం ఎమ్మార్వో రవి కిరణ్ , ఇరిగేషన్ ఏఈ హుస్సార్ సింగ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ గుజరాతి శివాని, డిప్యూటీ తహసిల్దార్ పద్మ, సీనియర్ సహాయకులు వరలక్ష్మి, ఆర్ ఐ కిరణ్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్మెట్టలో 20 నుంచి రైతు మహోత్సవం

### 22న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం!

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా, సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మె ట్టవేదికగా ఈ నెల 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఖిరైతు మహోత్సవంఖి నిర్వహించనున్నారు. ఈ వేడుకకు సంబంధించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారిక ప్రకటన విడుదల చేస్తూ, రైతు లోకాన్ని సాదరంగా ఆహ్వానించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మార్చి 22వ తేదీ సాయంత్రం 4 గంటలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నర్మెట్ట చేరుకోనున్నారు. అత్యాధునిక మలేషియన్ టెక్నాలజీతో నిర్మించి నఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ఆయన ప్రారంభించనున్నారు. ఇది రాష్ట్రంలోనే మొట్టమొదటి రిఫైన్డ్ పామాయిల్ ఫ్యాక్టరీగా రికార్డు సృష్టించనుంది. అదే వేదికపై నుంచి ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతుల ఖాతాల్లోకి ఖిరైతు భరోసాఖినిధులను బటన్ నొక్కి విడుదల చేయనున్నారు.

అనంతరం వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో అత్యాధునిక సాగు పద్ధతులు, యంత్రాల ప్రదర్శన వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో రైతులకు ప్రత్యేక చర్చా కార్యక్రమాలు. వివిధ బ్యాంకులు, అగ్రీ స్టార్టప్‌లు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ఈ భారీ బహిరంగ సభకు రైతు మేళాకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు ప్రజాప్రతినిధులు ఆదర్శ రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చి దిగ్విజయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.

### సారు.. మా ఊరు మావోయిస్టు అగ్రనేత.. బుక్క సత్తన్న

# ఉన్నట్టా..? లేనట్టా.. ?

## జర చెప్పాలే.. ఊరు ప్రజల ఆవేదన..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ఉద్యమాల పురటిగడ్డ హుజురాబాద్ ప్రాంతంలోనే ఆనాడు మొదటితరం బ్యాచ్‌లో హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన దేవరకొండ సత్యనారయణ అలియాస్ బుక్క సత్తన్న అలియాస్ రామన్న 1979-80 ప్రాంతంలో 10వ తరగతి హుజురాబాద్‌లో చదివి ఉత్తీర్ణత పొందిన అనంతరం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐలో చదువుకుంటూ ఆరోజుల్లోనే ర్యాడికల్ స్టూడెంట్ యూనియన్ (ఆర్ఎస్‌యు) భావజాలానికి ఆకర్షితుడై పెద్దపల్లి ప్రాంత అప్పటి పీపుల్స్ వార్ మొదటితరం నేతలతో పరిచయాలు పెంచుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన చెల్పూర్ సత్యనారయణ ఇంతవరకు చెల్పూర్ ఇంటి మొఖం చూడలేదు. ఆయన స్వగ్రామం కమలాపూర్ మండలం గూడురు నివాసి. అయినప్పటికి మేనమామలు బుక్క కొండయ్య సారు.. సహకారంతో చెల్పూర్ గ్రామంలోని బుక్క సత్తన్న తల్లిదండ్రులు దేవరకొండ చంద్రమౌళి-కనుకమ్మ, సత్తయ్య అన్న మొగిలి అంగవైకల్యుడు ఇక్కడే ఉండేవారు. ఐటిఐ చదువుతున్న సమయంలోనే ఇంటి నుండి పెద్దపల్లి ఐటిఐ కళాశాలకు వెళ్తున్న అని చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయిన వ్యక్తి 46సంవత్సరాలు గడుస్తున్న ఇంటి మొఖం చూడలేదు. బుక్క సత్తన్న పార్టీలోకి వెళ్లిన 10 సంవత్సరాల తర్వాత పోలీసులు అనేక విజిలెన్స్ శాఖల అధికారులు బుక్క సత్తన్న జాడకోసం కుటుంబీకులను, మేనమామలను ఆయనతో చదువుకున్న క్లాస్‌మెంట్‌లను, గ్రామస్తులను సైతం వందలసార్లు వాకబు చేసారు. అనాటి పీపుల్స్ వార్, నేటి మావోయిస్టు పార్టీలో ఆయన రాడికల్ స్టూడెంట్ యూనియన్ బాధ్యుడిగా ప్రస్థానం మొదలుపెట్టి ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ నాయకుడిగా, కేంద్ర కమిటీలో ప్రధాన బాధ్యుడిగా అగ్రికల్చర్ విభాగంలో బాధ్యతయుతమైన కేంద్ర కమిటీ బాధ్యతలను గత కొద్ది సంవత్సరాల వరకు ఏవోబి (ఆంధ్ర, ఒరిస్సా బాడర్‌లో) బాధ్యతలు నిర్వహించినట్లు లొంగిపోయిన మావోయిస్టు నేతల ద్వారా తెలియవచ్చింది. గత రెండు, మూడు సంవత్సరాలుగా మావోయిస్టులపై కగార్ ఆపరేషన్ (ఆఖరి పోరాటం) తీవ్రతరం అయినప్పటి నుండి చెల్పూర్ గ్రామానికి బుక్క సత్తన్న కోసం పోలీసులు ఆయన కోసం వివరాలు అడగడం మానేసారు. నక్సలైట్ల లొంగుపాటు పర్వం రాష్ట్రంలో తీవ్రతరం కావడంతో ఇటీవల ఆయనతో పనిచేసిన, ఆయన తర్వాత పార్టీలోకి వెళ్లిన కేంద్ర, రాష్ట్ర నాయకులు లొంగిపోతున్న తరుణంలో హుజురాబాద్ ప్రాంతానికి చెందిన ఈ మావోయిస్టు కేంద్ర కమిటీ అగ్రనేత బుక్క సత్తన్న అలియాస్ రామన్న లొంగిపోతున్నాడన్న పుకార్లు హుజురాబాద్ ప్రాంతంలో దావనంలా వ్యాపించాయి. చాలా సంవత్సరాల క్రితమే మావోయిస్టు నేత బుక్క సత్తన్న తల్లిదండ్రులు చంద్రమౌళి, కనుకమ్మ, సొదరుడు మొగిలి, మేనమామ కొండయ్యలు చనిపోయారు. ఇప్పుడు బుక్క సత్యనారయణకు వాళ్ల పాలివాళ్లు కొందరు హైద్రాబాద్, మరికొందరు హన్మకోండ, కరీంనగర్‌లో వాళ్ల రక్తసంబంధం వాళ్లు బుక్క సత్తన్న లొంగిపోతున్నాడని, వారితో పాటు చెల్పూర్ గ్రామంలో 40 ఏళ్ల క్రితం ఎంతోమంది అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమానికి ఆకర్షితులై అజ్ఞాతంలోకి వెళ్లినవాళ్లు తిరిగి కొంతకాలానికి జనజీవన స్రవంతిలోకి కలిసిపోయారు. ఇప్పుడు కొద్ది రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్, మరికొంత మంది అగ్రనేతలు లొంగిపోవడంతో అందులో చెల్పూర్ బుక్క సత్తన్న లేకపోతాడన్న పుకార్లు షికార్లు చేసాయి. హుజురాబాద్ పాతతాలుకా ప్రాంతంలో నాలుగు దశాబ్దాల క్రితం ఉద్యమంలోకి వెళ్లిన బుక్క సత్తన్న జీవించి ఉన్నాడా..? ఉద్యమంలో నేలకొరిగాడా..? అన్న అనుమానాలు గత 15రోజులుగా సర్వత్ర వినిపిస్తున్నాయి. తెలంగాణ ప్రాంతానికి చెందిన మావోయిస్టులు ఇక అజ్ఞాతంలో వేళ్లమీద లెక్కపెట్టేవాళ్లు మాత్రమే ఉన్నారని, వాళ్లు కూడా లొంగిపోవాలని రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు పిలుపునివ్వడంతో చెల్పూర్ గ్రామస్తులకు మన ఊరి ఉద్యమబిడ్డ అనాడు యువరక్తంతో విప్లవం వైపు ఆకర్షితుడై అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఇప్పుడు ప్రభుత్వం జనజీవన స్రవంతిలోకి రమ్మని రెడ్ కార్పెట్ పరుస్తుండడంతో లొంగుబాట్ల పర్వం అంతిమదశకు చేరుకుంది. లొంగిపోనటువంటి ఆ కొద్దిమందిలో మా చెల్పూర్ బుక్క సత్తన్న ఉన్నాడా..? లేడా..? అన్న పుట్టెడు ఆశలతో గ్రామస్తులు ఆయన స్నేహితులు, వారి బంధువర్గం ఎదరుచూస్తున్నారు. చెల్పూర్ గ్రామ ప్రస్తుత సర్పంచ్ వంతడుపుల కస్తూరి, మాజీ గ్రామ సర్పంచ్‌లు ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ, పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిన్నక్క విజయలక్ష్మి, నేరేళ్ల మహేందర్‌లు మావోయిస్టు పార్టీ లొంగిపోయిన నేతలకు తెలంగాణ ప్రభుత్వ పోలీస్ ఉన్నతాధికారులకు సారు.. మా చెల్పూర్ బుక్క సత్తన్న ఇంతకి ఉన్నాడా..? ఉద్యమంలో ఆసువులు బాసాడా..? చెప్పాలే అంటూ లొంగిపోయిన మావోయిస్టు నేతలను, పోలీస్ అధికారులను వేడుకుంటున్నారు.

# డీజిల్ బిల్లుల దూకుడు

### 20 నుంచి 70 లక్షలకు చేరిన బిల్లులు...!

### అసాధారణ పెరుగుదల

### తెరపైకి "అధికారి అనుచరుడు"

### బల్దియాలో డీజిల్ మంటలు - పార్ట్3

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థలో డీజిల్ వినియోగం చుట్టూ ప్రస్తుతం పెను వివాదం నెలకొంది. కేవలం రెండేళ్ల వ్యవధిలో ఇంధన బిల్లులు ఏకంగా మూడు రెట్లు పెరగడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అవినీతి నీడలు కమ్ముకున్న ఈ వ్యవహారంలో ఓ అధికారి, రాజకీయ నాయకుడి అనుచరుడి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. 2020 ఏప్రిల్ నెలలో సుమారు రూ.20 లక్షల పరిధిలో ఉన్న డీజిల్ బిల్లులు, 2022 ఆగస్టు నాటికి రూ.70 లక్షలకు పైగా చేరినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తక్కువ కాలంలోనే ఇంత భారీగా ఖర్చులు పెరగడం వెనుక కారణాలేమిటి అన్నది ఇప్పుడు ప్రధాన చర్చగా మారిందనే చెప్పుకోవచ్చు..

### వాహనాలు పెరగలేదు.. ఖర్చు ఎలా పెరిగింది...?

సాధారణంగా డీజిల్ వినియోగం పెరగడానికి వాహనాల సంఖ్య పెరగడం, పనుల విస్తరణ లేదా ఇంధన ధరల పెరుగుదల వంటి కారణాలు ఉంటడం సహజమే.. అయితే నగరపాలక సంస్థ పరిధిలో వాడే వాహనాల సంఖ్యలో పెద్దగా మార్పు లేదని విశ్వసనీయ సమాచారం. చెత్త సేకరణ వాహనాలు, నీటి ట్యాంకర్లు, పారిశుధ్య వాహనాలు వంటి సాధారణ సేవలకే ఎక్కువగా ఇంధనం వినియోగం జరుగుతోంది కానీ బిల్లులు మాత్రం మూడు రెట్లు పెరగడం అనుమానాలకు తావిస్తోంది.

### బిల్లులే పెరిగాయా...?

గతంలో నమోదైన బిల్లులతో పోలిస్తే ఆ కాలంలో చూపిస్తున్న డీజిల్ ఖర్చులు గణనీయంగా పెరిగినట్లు తెలుస్తోంది. వాస్తవ వినియోగం పెరిగిందా..? లేక లెక్కల్లోనే పెరుగుదల చూపిస్తున్నారా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ లెక్కలపై స్పష్టత రావాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### బిల్లుల వ్యవహారంపై అనుమానాలు:

కొంతమంది విశ్లేషకుల అభిప్రాయం మేరకు కొన్ని రకాల అవకతవకలు జరిగే అవకాశాలు కూడా ఉంటాయనే వార్తలు వినిపిస్తున్నాయి. వాస్తవంగా వినియోగించిన డీజిల్ కంటే ఎక్కువగా బిల్లులు చూపించడం, ఒకే వాహనానికి పలుమార్లు బిల్లులు నమోదు చేయడం, వాడని వాహనాలకూ వినియోగం చూపించడం వంటి అంశాలు చోటు చేసుకున్నాయనే ఆరోపణలు లేకపోలేదు..

### అధికారి..అనుచరుడే కీలకమా...!

ఈ వ్యవహారంలో నగరపాలక సంస్థకు చెందిన ఓ అధికారి, అలాగే ఓ ప్రభావశీల రాజకీయ నాయకుడికి సన్నిహితంగా ఉండే వ్యక్తి పేరు కూడా అనధికారికంగా చర్చల్లో వినిపిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ధారణ వెలువడలేదు. సంబంధిత వర్గాలు మాత్రం తమకు ఎలాంటి సంబంధం లేదని చెబుతున్నట్లు సమాచారం.. డీజిల్ బిల్లుల వ్యవహారం ప్రజల డబ్బులకు సంబంధించినది కావడంతో ఈ విషయంపై పారదర్శకత అవసరమని పౌరసంఘాలు పేర్కొంటున్నాయి. ఏ వాహనానికి ఎంత డీజిల్ వినియోగమైంది? ఏ కాలంలో ఎంత ఖర్చు అయ్యింది? వంటి వివరాలను స్పష్టంగా వెల్లడిస్తేనే ఈ అనుమానాలకు చెక్ పడే అవకాశం ఉందని నగర వాసులు అభిప్రాయపడుతున్నారు.

# 5నెలల గర్భవతిని హతమార్చిన భర్త

**వరకట్న వేధింపులా.. అనుమానమే పెనుభూతమా..?**

**ప్రేమించి పెళ్లాడి కడతేర్చాడు**

కోరుట్ల, ప్రభాతవార్త :

నువ్వంటే ప్రాణం.. నీకోసం ఎవరినైనా ఎదిరిస్తా... తల్లిదండ్రులైన కాదంట... అని ఓ యువతికి మాయమాటలు చెప్పి ప్రేమించి పెళ్లాడి హతమార్చిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన గంధం వైష్ణవి (20) ని కోరుట్ల పట్టణంలోని అల్లమయ్యగుట్ట ప్రాంతానికి చెందిన చిత్తారి హరి అనే యువకుడు సుమారు గత 15 నెలల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ప్రేమ వివాహం చేసుకున్న సందర్భంగా హరి కుటుంబ సభ్యులు ప్రేమ వివాహాన్ని ఒప్పుకోకపోగా వైష్ణవిని చంపుతానని బెదిరించారు. వైష్ణవి కుటుంబ సభ్యులు ప్రేమ పెళ్లిని ఒప్పుకొని వారిని మాదాపూర్ లోనే కాపురానికి ఉంచారు. ప్రేమ వివాహం చేసుకొని కాపురం గడుపుతుండగా ప్రస్తుతం వైష్ణవి 5 నెలల కడుపుతో ఉంది. హరి వైష్ణవి దంపతులిద్దరూ ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియాలో నిత్యం రీల్స్ చేస్తూ ఆనందంగా గడిపారు. గత ఐదు నెలలుగా వైష్ణవి గర్భవతి. భార్యను ఆసుపత్రికి తీసుకెళ్తూ, కేర్ తీసుకుంటున్నట్లు కూడా వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టాడు. సోమవారం రాత్రి వీరి మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణ జరిగింది. రెండు రోజుల క్రితం హరిబాబు తల్లి దగ్గరకు వెళ్లిన సమయంలో, ఆమె వైష్ణవి కళ్లలో కారం చల్లి గొడవ పడినట్లు తెలుస్తోంది. ఇంటికి వచ్చిన తర్వాత భార్యాభర్తల మధ్య ఇదే విషయంలో గొడవ మొదలైనట్లు తెలుస్తుండగా, అదే సమయంలోఆగ్రహంతో ఊగిపోయిన హరిబాబు, కత్తితో వైష్ణవిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఆమె కేకలను చుట్టుపక్కలవాళ్లు విన్నప్పటికి అప్పుడప్పుడు గొడవపెట్టుకుంటారనుకున్నారు. ఉదయం హరిబాబు రెడీ అయిపోయి ఇంట్లోనుండి వెళ్లిపోగా, తన కూతురు ఇంకా బయటకు రాలేదని గమణించిన తల్లి రాణి ఇంట్లోకి వెళ్లి చూస్తే వైష్ణవి రక్తపు మడుగులో ప్రాణాలు విడిచింది. హత్య చేసిన అనంతరం హరిబాబు మంగళవారం ఉదయం పోలీసుల ఎదుట లొంగిపోనట్లు సమాచారం. అయితే ఈ హత్య వెనుక కేవలం హరిబాబే ఉన్నాడా? లేక పెళ్లి ఇష్టం లేని అతని కుటుంబ సభ్యుల ప్రేరేపణ ఏమైనా ఉందా? వరకట్న వేధింపులు..?అనుమానమే పెనుభూతమై హత్య చేశాడా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. వైష్ణవి తల్లి దండ్రులు గంధం రాణి, ప్రసాద్ లు మాట్లాడుతూ తన కూతురిని హత్య చేసిన హరి పై కఠిన చర్యలు తీసుకోవాలని కన్నీరుమున్నీరుగా విలపిస్తుంది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.





## మున్సిపాలిటీకి బాకీ ఉన్న డబ్బులు రికవరీ చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

మెలుగు దిలీప్ నుండి జమ్మికుంట మున్సిపాలిటీకి బాకీ ఉన్న డబ్బులను రికవరీ చేయాలని 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ గౌడ్ మంగళవారం జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ కు ఫిర్యాదు చేశారు. జమ్మికుంట పట్టణానికి చెందిన మెలుగు దిలీప్ పశువుల అంగడి వేలం పాట 20122013 సంవత్సరంలో రూ 33 లక్షల 3 వేలకు వేలం పాటలో ముత్తేదారులుగా దక్కించుకున్నారు.కానీ వారు మొత్తం బకాయిలు కట్టలేదని మున్సిపాలిటీకి ఇంకా రూ 13 లక్షల 88వేలు బాకీ ఉన్నాడని మున్సిపాలిటీకి రావలసిన బకాయి డబ్బులు రికవరీ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాచర్ల రాజు, బత్తుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## కార్మికుల గళాన్ని అడ్డుకొన్న అక్రమ అరెస్టులు..

కమలాపూర్: ప్రభాత వార్త.

గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానకు వెళుతున్న కార్మికులను ముందస్తుగా అర్ధరాత్రి నుండి అరెస్టులు చేయడం సిగ్గు చేటు అని బొట్ల చక్రపాణి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతోపాటు 7వ గ్యారెంటీ ప్రజాస్వామ్యం, నిరసన



తెలియజేసే హక్కు ఉంటుందని చెప్పిన రేవంత్ ప్రభుత్వం ఈరోజు ఇంద్ర పార్క్ దగ్గర ధర్నాకు వెళ్తుంటే ధర్నా చేయనీయకుండా అరెస్టులు చేయడం అనేది అత్యంత హేయమైనా చర్య అని అభివర్ణించారు.గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యము ఇతర పనులు చేస్తున్నటువంటి కార్మికులకు కనీస వేతనల్లేకుండా మల్టీ పర్పస్ పేరుతోటి ప్రాణాలు కోల్పోతా ఉంటే ప్రభుత్వానికి కనబడదం లేదా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా ఈ బడ్జెట్లో కనీస వేతనాలు ప్రతినెల 5వ తారీఖున జీతాలు వచ్చేలాగా అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు.గ్రామపంచాయతీ కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామని, కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శనగరపు.పురుషోత్తం గౌరవ అధ్యక్షుడు ఇసపెల్లి .ఐలయ్య, జిల్లా అధ్యక్షుడు భాస్కర్, ఇతర కార్మికులు సంతోష్, సారయ్య, బాబు భాస్కర్, సురేష్ లు అరెస్టుకు గురయ్యారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి..

**బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజు డిమాండ్**

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :

బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల ప్రకారం జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా లో ధర్నా నిర్వహించి, బైక్ ర్యాలీగా తహశీల్దార్ ఆఫీస్ కి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, స్థానిక ప్రజా సమస్యలను పరిష్కారించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మున్సిపల్ కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, కనుమల్ల గణపతిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి 27 నెలలు గడుస్తున్నా, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ ల్లో ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలేదని, మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు నెలకు 2500 రూపాయలు, కళ్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం, ఇంటర్ విద్యార్థినిలకీ స్కూటీ, రైతులకు రైతు భరోసా కింద సంవత్సరానికి 15000 రూపాయలు, నిరుపేదలకు ఇళ్ల పట్టాలు, కొత్త పెన్షన్ మరియు పెన్షన్ రెండు వేల రూపాయలను నాలుగు వేలకు పెంచుతామని దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి హామీలను నెరవేర్చడంలో విఫలం చెందారని విమర్శిస్తూ, రేవంత్ రెడ్డి గారు పరిపాలన చాతకావడం లేదని వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో కైలాసకోటి గణేష్, గుర్రం పరుశురాం, తుర్పాటి శంకర్, కొరె రవి, అప్పం మధు, మోతె స్వామి, రాకేష్ ఠాకూర్, తిరుపతి యాదవ్, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, అడువాల శ్రీధర్, కేస స్వరూప, రాయబారపు సురేష్, ఆకుల పోచయ్య, తిరుపతి, మేడిపల్లి మహేష్, యాంసాని సమ్మయ్య, మురికి మహేష్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.






## కుమార్తెను చూసి వస్తుండగా అనంతలోకాలకు..

**నిద్ర మత్తుతో బసంత్ నగర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం**

**దంపతులు అక్కడికక్కడే దుర్మరణం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కుమార్తెను చూసి వస్తుండగా దంపతులు అనంతలోకాలకు వెళ్లడం కలచివేసింది. పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో మంచిర్యాల జిల్లాకు చెందిన లయన్స్ క్లబ్ సభ్యులు, మంచిర్యాల క్రెడాయి అసోసియేషన్ ట్రెజరర్ లయన్ ఎడ్ల శ్రీనివాస్ (46), ఎడ్ల రజిత (44) దంపతులు అక్కడికక్కడే మృతి



చెందారు. బసంతనగర్ ఎస్.ఐ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం, హైదరాబాద్‌కు పని నిమిత్తం వెళ్లి తిరుగు ప్రయాణంలో కరీంన గర్‌లో మెడిసిన్ థర్డ్ ఇయర్ చదువుకుంటున్న తమ కుమార్తె రుషితను చూడటానికి వెళ్లి, అక్కడే కొంత సమయం గడిపారు. అనంతరం అదే రాత్రి తిరిగి తమ కారులో వెళ్తుండగా బసంత్ నగర్ సమీపంలో వారి కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. ప్రమాద ధాటికి కారు తీవ్రంగా దెబ్బతి నడంతో దంపతులు సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. సమా చారం అందుకున్న ఎస్.ఐ శ్రీధర్ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు దోపిడి.

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో!! మంగళవారం ఒక దుర్ఘటన చోటు చేసుకుంది.మారిపల్లి రుక్మిణమ్మ (63) అనే మహిళ ఇంట్లో వంట చేసుకుంటూ ఉండగా, గుర్తు తెలియని వ్యక్తి వచ్చి ఆమె మెడలో నుంచి మూడు తులాల మూడు గ్రాముల పుస్తెలతాడుని లాక్కెళ్ళాడు.ఈ ఘటన తర్వాత రుక్మిణమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు విచారణ జరిపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నవీన్ తెలిపారు. ఈ ఘటన గ్రామంలో భయాందోళనలకు గురిచేసింది

## క్రీడా పాఠశాలలో ప్రవేశానికి .. విద్యార్థులకు క్రీడా పోటీలు.

వీణ వంక,ప్రభాతవార్త:

వీణ వంక మండలం లోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీణ వంక మండల కేంద్రంలో 2006..27 విద్యా సంవత్సరానికి క్రీడ పాఠశాలల్లో ప్రవేశానికి అర్హులైన క్రీడల్లో మంగళ వారం పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో విజేతలైన బాల బాలికలకు జిల్లా స్థాయి పోటీలకు పంపినట్లు మండల విద్యాధికారి ఎస్ శోభా రాణి మంగళ వారం తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు వి.శాంతా,ఎస్ జి ఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఉమెన్ లీడర్‌షిప్ నేషనల్ అవార్డు అందుకున్న సాయిశ్వరి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**
బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి గాను ప్రదానం చేస్తున్న ఉమెన్ లీడర్‌షిప్ నేషనల్ అవార్డును..కోరుట్ల కు చెందిన అంగన్వాడీ టీచర్ మేకల సాయిశ్వరీ కి మార్చి 15న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 18వ జాతీయ సదస్సులో ఘనంగా అందజేశారు. ఈ అవార్డును బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డా. యు. సుబ్రమనియన్ చేతుల మీదుగా అందుకుంది. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ, ఎస్.సి., ఎస్.టి., బి.సి. మరియు మైనారిటీల సాహిత్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా బహుజన సాహిత్య అకాడమీ ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమకారులు, సంఘసేవకులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారు 600 మంది ప్రతినిధులు హాజరైనట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ జి. విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు తాటికంటి ఐలయ్య, బాదె వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



కోరుట్ల వార్త

# హనుమాన్ దీక్షపరులకు భిక్ష ఏర్పాటు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని 32వ వార్డులోని శ్రీ హనుమాన్ ఆలయంలో హనుమాన్ దీక్ష స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు చేపట్టారు. సుమారు 200 మంది హనుమాన్ దీక్ష స్వాములు భిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోరుట్లలో ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా పరిషత్ సీఈవో

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పరిషత్ సీఈవో గౌతం రెడ్డి ఆకస్మికంగా కోరుట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయ పనితీరును పరిశీలించి, వివిధ విభాగాల పనులపై సమీక్ష నిర్వహించారు.కార్యాలయ ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా, కార్యాలయంలో ఎటువంటి ఫైళ్లు పెండింగ్‌లో ఉండకుండా చూసుకోవాలని, ప్రజలకు త్వరితగతిన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు .ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సీఈవో గౌతం రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎంపీడీవో రామకృష్ణ,కార్యాలయ పర్యవేక్షకులు కోట చక్రధర్, ఏఈ సుచరిత్, ఎంపీఓ రాజశేఖర్, ఏపీవో మమత,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలలకు మండల స్థాయిలో విద్యార్థుల ఎంపిక

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం అభ్యర్థుల ఎంపికలు మంగళవారం రోజున స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్స్ ద్వారా విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో నాణ్యమైన శిక్షణ అందిస్తామని తెలిపారు. ఇలాంటి శిక్షణతో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఎంపికలకు విద్యార్థులను తీసుకువచ్చిన తల్లిదండ్రులను అభినందించారు. అనంతరం అభ్యర్థులను మోటార్ ఎబిలిటీ బ్యాటరీ టెస్టులకు పంపించారు. ఫిజికల్ డైరెక్టర్లు విద్యార్థుల సామర్థ్యాలను మొత్తం 9 విభాగాల్లో పరీక్షించారు. ఇందులో ఎత్తు, బరువు, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6!!10 షటిల్ రన్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ పుట్, 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్, 800 మీటర్ల పరుగు వంటి అంశాల్లో పరీక్షలు నిర్వహించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈనెల 31న జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహించే జిల్లా స్థాయి ఎంపికలకు పంపనున్నట్లు ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు విజయేంద్ర, మాజీ ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీరాం నాయక్, మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య, ఫిజికల్ డైరెక్టర్లు బీరయ్య, అనుప్ రెడ్డి, గంగజల, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించడం మానుకోవాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



బాధ్యత లేని, చేతకాని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను చంద్రబాబుకు తాకట్టు పెట్టారని బీఆర్ఎస్ శాసన సభాపక్ష ఉపనేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యల పట్ల కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మానుక ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన చంద్రబాబు నాయుడును విమర్శించడం హరీశ్ రావుకు తగదన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న మీ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. అసత్య ప్రచారాలకు పాల్పడితే రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మరోసారి విమర్శిస్తే ఊరుకునేది లేదని హరీష్ రావును హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు ఎండి రఫియొద్దీన్, కొక్కుల మహాదేవ్, నరహరి, బాదాం మోహన్, తెలుగు మహిళా నాయకురాలు దివ్య, జ్యోతి, శాంత, రాణి, లక్ష్మి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలి:

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా పోలీస్ స్టేషన్‌లో 'ప్రేమిసెస్ మెయింటెనెన్స్ క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమం నిర్వహణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త**
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు ఆహ్లాదకరమైన వాతావరణం కలిగించే విధంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఉండాలని ఒక మంచి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో 'ప్రేమిసెస్ మెయింటెనెన్స్ – క్లీన్ !! గ్రీన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలలో ఉన్న చెత్తను తొలగించడం, పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడం ద్వారా ప్రజలకు మంచి వాతావరణం కల్పించడమే అన్నారు.



# కల్లెడ ఇన్‌ఛార్జ్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా డాక్టర్ తిరుపతి గౌడ్ నియామకం

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**
జగిత్యాల మండలం రూరల్ కల్లెడ ప్రాథమిక పశువైద్య కేంద్రం ఇన్‌ఛార్జ్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా డాక్టర్!!తిరుపతి గౌడ్ నియమితులయ్యారు. జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బొల్లం ప్రకాష్ ఉత్తర్వుల మేరకు ఆయన ఈ బాధ్యతలను చేపట్టారు. ఇప్పటివరకు కల్లెడ పశువైద్య కేంద్రంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా విధులు నిర్వర్తించిన డాక్టర్ వాసు పావని వ్యక్తిగత కారణాల వల్ల సెలవుపై వెళ్లారు. దీంతో పశువుల వైద్య సేవలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు డాక్టర్ తిరుపతి గౌడ్‌ను ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తూ జిల్లా అధికారి ఆదేశాలు జారీ చేశారు. డాక్టర్ తిరుపతి గౌడ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్, లైవ్‌స్టాక్ అసిస్టెంట్లు విశాల్, జ్యోతి, నరేష్ తదితరులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కల్లెడ పరిసర ప్రాంతాల్లోని పాడి రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందిస్తానని ఈ సందర్భంగా డాక్టర్ తిరుపతి గౌడ్ పేర్కొన్నారు.

# కృషి సఖి లకు ట్రయినింగ్ ప్రోగ్రాం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండల కేంద్రం లోని రైతు వేదికలో నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్ లో భాగంగా కృషి సఖిలకు ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు . ఇందులో భాగంగా కృషి సఖిలకు ప్రకృతి వ్యవసాయ కిట్లను మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ,ఏఎంసీ చైర్మన్ మాదం వినోద్, డైరెక్టర్ల సమక్షంలో అందజేయడం జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ద్వారా వ్యవసాయ శాఖ మాత్యులు చెప్పిన సందేశాన్ని ప్రకృతి వ్యవసాయ రైతులకు వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వినోద్, సర్పంచ్ మకిలి దాసు, ఉప సర్పంచ్ తోపారపు అర్జున్, ఏ ఈ ఓ లు నాయకులు ఏనుగు రమేష్ రెడ్డి చేపూరి నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఐక్యతకు నిదర్శనం

**నేను పార్టీ రాజీనామా ఆలోచన కారణం ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పని చేయండి**

**ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దు**

**పార్టీ నామినేటెడ్ పదవులలో నీ జోక్యం ఏమిటి**

**నియోజకవర్గ అభివృద్ధి చేయడం ప్రజా ప్రతినిధుల బాధ్యత**

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నీవు ఏ పార్టీలో ఉన్నావో మొదటగా చెప్పు**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ ఐక్యతకు నిదర్శనమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రభుత్వ వ్యవహారాల్లో, నామినేటెడ్ పదవులలో జోక్యం చేసుకుంటూ  నన్ను కార్యకర్తలను ఇబ్బందుల గురి చేయడం ఎంతవరకు సమంజసం అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి మండిపడ్డాడుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి



మాట్లాడుతూజగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్స్పీకర్ బీ ఆర్ ఎస్ పార్టీ అని తీర్మానించారు కదా ఈ విషయం అందరికీ తెలిసిందే అన్నారుజీవన్ రెడ్డి పార్టీ నుండి వెళ్ళిపోవాలని కోరుకోవడం లేదు. సంజయ్ అనడం హాస్య స్పదం అన్నారునాలుగు దశాబ్దాల అనుబంధాన్ని విడవలని ఎవరూ కోరుకోరు అన్నారుపార్టీ వీడాలనే ఆలోచను మూలకారణం ఎవరు.. సంజయ్ కాదా అన్నారు సంజయ్ ది ఏ పార్టీ.. నాతో కలిసి పనిచేస్తామని అనడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది అన్నారుముఖ్యమంత్రితో కలిసి పని చేస్తున్న అంటున్నారు. ఎమ్మెల్యే ఎవరైనా ప్రభుత్వంతో కలిసి పని చేస్తారు కదా అన్నారు. కల్సి పని చేయడం అంటే కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమానేను కూడా కేసి ఆర్ తో కల్సి పనిచేసిఈ ప్రాంత అభివృద్ధి కి కృషి చేసిన విషయం అందరికీ తెలిసిందే, కల్సి పని చేస్తున్న అనే నెపం తో కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పోస్టుల్లో జోక్యం చేసుకుంటున్నావు కదా ఎందుకు చేసుకుంటున్నావు చెప్పాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కుల్లో జోక్యం చేసుకుంటున్నావు ఎందుకు చేసుకుంటున్నావు అని అన్నారుకాంగ్రెస్ వీడాలని ఆలోచనకు కారకులు సంజయ్ కాదా అన్నారుసంజయ్ జోక్యం తోమున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ  కార్యకర్తలకు న్యాయం చేయలేకపోయినా అన్నారు. నువ్వు వచ్చి కాంగ్రెస్ లో చిచ్చుపెట్టకుంటే ఈ పరిస్థితి ఉండేది కాదు అన్నారు 2019 మినహా జగిత్యాల లో అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది అన్నారు1995 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోజగిత్యాల, మల్యాల, కోడిమాల గెలిచినము అన్నారుకాంగ్రెస్ ఇచ్చిన పిలుపు మేరకు నాలుగు దశాబ్దాలుగా కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా.. స్థానికంగా మేము ఉద్యమాలు చేసిన విషయం అందరికీ తెలిసిందే అన్నారువిద్యుత్ అదనపు బిల్లుల పై ఉద్యమించిన.. చీఫ్ లిక్కర్ రద్దు కు ఉద్యమించినంనీది ఏ పార్టీ యో నీకు తెలియదు.. ముందు నీది ఏ పార్టీ తెలుసుకో అన్నారు. పార్టీ వీడే పరిస్థితి ఎంత బాధాకరం.. ఎంత వేదన.. చేసేది చేసుకుంటూ శ్రీరంగ నీతులు చెప్తున్నావు సరికాదు అన్నారు. ఎవరైనా రాజ్యాంగ బద్దంగా రాజ్యంగా నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి అన్నారునిబంధనలు ఉల్లంఘించుకుంటూ మాకు నీతులు చెప్పటం ఏమిటి అని నిలదీశారు. ఎక్కడ ఉన్న అంకిత భావంతో పని చేసిన చేస్తాను అన్నారురైతులు రైతు కూలీలు, మహిళలు కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన అన్నారుబలహీన వర్గాలకు కేటాయించిన ఛైర్పర్సన్ చట్టంలో లోపం సవరించకుండా.. ఉన్నత వర్గాలకు కేటాయించింది నీవే కదా అన్నారు. సీఎంరేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, సవరించి బలహీన వర్గాలకు కేటాయించిన ఇది నా అంకిత భావానికి నిదర్శనం అన్నారు యావర్ రోడ్డు పై అనుమతులకు భిన్నంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలు తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన.. ఇప్పటి వరకు స్పందన లేదు అన్నారు పెట్రోల్ పంపు పేరిట ఆక్రమించుకున్న వారి పైకమిటి వేశారు.. నివేదిక బహిర్గతం చేయాలి.. కూడా తొలగించలేదు ఎందుకు అన్నారుఅక్రమ నిర్మాణాలు తొలగింపు అభివృద్ధిలో భాగం కాదా అన్నారు ఈ నిర్ణయమైన రాజ్యంగా బద్దంగా ఉండాలి.. రాజ్యాంగాన్ని అతిక్రమించేలా ఉండదు అన్నారు చట్ట సభకు ఎంపికైన సభ్యుడు.. రాజ్యాంగానికి బద్ధుడై ఉండాలి కదా అన్నారునేను కాంగ్రెస్ లో ఉన్న.. ఉండాలనే కోరుకుంటున్న అన్నారుకాంగ్రెస్ లోకి ఉడుములెక్క నీవు వచ్చినావు అన్నారురాష్ట్రానికి ఆదర్శంగా ఉన్న నియోజక వర్గం జగిత్యాల నియోజక వర్గం అన్నారుపార్టీ ఆదేశాల మేరకు కేసీఆర్ పై పోటీ చేసిన అన్నారు. ఉమ్మడి ఆంధ్రా ప్రదేశ్ లో ఉప ఎన్నికల్లో ప్రతిపక్ష అభ్యర్థికి 74 శాతం వచ్చిన అభ్యర్థి ఎవరు లేరు అన్నారు జగిత్యాల కాంగ్రెస్ పార్టీ ఐక్యతకు నిదర్శనం అన్నారు ప్రజలు అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించాలి అన్నారుఅభివృద్ధి రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు హక్కులు సాధించుకోలేక పోతే నువ్వు ప్రజా ప్రతినిధిగా అనర్హుడివి అన్నారు నేను ఇప్పటికీ కాంగ్రెస్లోనే ఉన్నాను అన్నారు పార్టీ వీడాలనే ఆలోచనకుసంజయ్ కుమార్ ప్రధాన పాత్రధారుడు అన్నారు జగిత్యాల లో ఉత్పన్నమైన సమస్యకు పరిష్కారం కనపడటం లేదు అన్నారు రాజకీయాల్లో ప్రధానమైన కోరుకునేది గౌరవం.. అబిమనాన్ని చంపుకొని ఉండటం సాధ్యమేనా అన్నారు ఎమ్మెల్యే సంజయ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా బాధ్యత ఉంది అన్నారు ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో కొన్ని అమలు చేసింది.. మరి కొన్ని చేయాల్సి ఉంది అన్నారు 500 లకు సిలిండర్ డబ్బులు విడుదలలో, రైతు భరోసా నిధులు విడుదలలో జాప్యం లో అసంతృప్తి ఉన్నది అన్నారువైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో తక్షణమే పెన్షన్ మంజూరు చేశారు అన్నారు పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కి దూరంగా పెట్టాలి.. ఇదే పరిష్కారం.. అప్పుడేకాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుంది అన్నారు పది మంది ఎమ్మెల్యేలను అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో కలిసి పని చేయమని చెప్పండి అన్నారు అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండ.. దూరం పెట్టాలి అన్నారు ఐదేళ్లు ఏకైక ప్రశ్నించే గొంతుకగా ప్రజా సమస్యలు లేవనెత్తిన.. హిందూ సమాజానికి ఆదర్శమైన శ్రీరామచంద్ర స్వామి, శ్రీరామ నవమిని దృష్టిలో ఉంచుకొని ఫ్లెక్సీలు తొలగించి, నూతన ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన అన్నారు 1984 నవంబర్లో నేను పార్టీ మరేటప్పుడు నేను ఈ పదవిలో నేను. నా రాజీనామా గవర్నర్ కు పంపిన అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్ బండ శంకర్ దుర్గయ్య గుగ్గిల హరీష్ పుప్పాల అశోక్ గంగాధర్ రజనీకాంత్ పూర్ణచందర్ స్వామి రెడ్డి మధు రఘువీర్ గౌడ్ తదితర పాల్గొన్నారు

## ఆగిపోయిన గుండెకు  పునర్జన్మ

**ఐదు నిమిషాల పాటు సీపీఆర్ చేసి ప్రాణం పోసిన జగిత్యాల ఆరోగ్య వైద్యులు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మృత్యువుతో పోరాడుతున్న ఓ వ్యక్తికి జగిత్యాలలోని!! ఆరోగ్య క్రిటికల్ కేర్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్!!వైద్యులు పునర్జన్మ ప్రసాదించారు. అసాధారణ రీతిలో 14 సైకిల్స్ సీపీఆర్ నిర్వహించి, గుండె ఆగిపోయిన స్థితి నుండి రోగిని కాపాడి తమ మానవత్వాన్ని, వృత్తి నైపుణ్యాన్ని చాటుకున్నారు. మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెంది!!నకె. మల్లయ్య 46 అనే వ్యక్తి గత శుక్రవారం మార్చి 12 సాయంత్రం తీవ్రమైన గుండెపోటుకు గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆయన్ని హుటాహుటిన జగిత్యాలలోని ఆరోగ్య హాస్పిటల్కు తరలించారు. అప్పటికే మల్లయ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉండడంతో, ప్రముఖ కార్డియాలజిస్ట్!!డాక్టర్ ఎం. కిషన్ ఎండి, డిఎం ఉస్మానియా రోగిని పరీక్షి ంచగా, పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు గుర్తించారు. గుండె కొట్టుకోవడం ఆగిపోతున్న తరుణంలో డాక్టర్ కిషన్ బృందం ఏమాత్రం అధైర్యపడకుండా వరుసగా!!14 సైకిల్స్ సీపీఆర్ నిర్వహించారు. దీనితో పాటు!!ఎలక్ట్రిక్ డీసీ షాక్ సహాయంతో గుండెను మళ్ళీ స్పందించేలా చేశారు. గుండె నిలకడగా మారిన వెంటనే అత్యవసరంగా యాంజియోగ్రామ్!!నిర్వహించి, అడ్డంకులను తొలగించి!!స్టెంట్ వేశారు. గత ఐదు రోజులుగా క్రిటికల్ కేర్ విభాగంలో డాక్టర్ సౌజన్య రెడ్డి, డాక్టర్ వీరేందర్ ఎండి, డాక్టర్ నవీన్ ఆర్థో ల పర్యవేక్షణలో చికిత్స పొందిన మల్లయ్య, మంగళవారం పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారు. లక్షల రూపాయల ఖర్చయ్యే ఈ క్లిష్టమైన చికిత్సను!!ఆరోగ్యశ్రీ పథకం!!ద్వారా పూర్తి ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా మల్లయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా నాన్న ప్రాణాలు పోతాయనుకున్న స్థితిలో దేవుడిలా వచ్చి కాపాడిన డాక్టర్ కిషన్, డాక్టర్ సౌజన్య రెడ్డి, ఆరోగ్య హాస్పిటల్ యాజమాన్యానికి, సిబ్బందికి ఎప్పటికీ రుణపడి ఉంటామని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమంలో అద్భుత ప్రతిభ కనబరిచిన కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ హాల్లో మంగళవారం రోజున పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం సంయుక్తంగా నిర్వహించిన తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ప్రపంచ దేశాల ప్రతినిధులుగా విద్యార్థులు మారి అంతర్జాతీయ అంశాలపై తమ గళాన్ని వినిపించారు. ఈ సదస్సులో ప్రపంచ శాంతి, న్యాయం, బలమైన గ్లోబల్ సంస్థలు అనే ప్రధానాంశాలపై చర్చలు జరిగాయి. విద్యార్థులు తమకు కేటాయించిన దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, ఆయా దేశాల తరపున శాంతి స్థాపన, న్యాయంపై అద్భుతమైన సందేశాలను ఇచ్చారు. టీజీఎంఎస్ కండ్లపల్లి నుండి!!చందన, గౌరీ, పూజ శ్రీ ముగ్గురు విద్యార్థులు పాల్గొని వరుసగా దక్షి ణ ఆఫ్రికా, నేపాల్, రష్యా దేశాల ప్రతినిధులుగా వ్యవహరించారు. వీరిలో 9వ తరగతి చదువుతున్న చందన, గౌరీ!!తమ ప్రతిభతో!!రాష్ట్ర స్థాయి పోటీలకు!!ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్లు!!లత, రాజా గౌడ్, జిల్లా విద్యాశాఖాధికారి రాము, సెక్టోరియల్ ఆఫీసర్!!చంద్రశేఖర్ రెడ్డి, సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు!!జోగ రవి!!చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు అంతర్జాతీయ అంశాలపై అవగాహన పెంచుకోవడం అభినందనీయమని అడిషనల్ కలెక్టర్లు కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను కండ్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్!!సరిత దేవి, వైస్ ప్రిన్సిపాల్ నగేష్ ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థులకు మార్గదర్శనం చేసిన సోషల్ టీచర్లు శ్రీనివాస్ మధుకర్, ప్రేమ్ సాగర్!!కృషిని ఈ సందర్భంగా ప్రశంసించారు.




## జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టి!!నప్రజా పాలన  ప్రగతి ప్రణాళి!!క99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో మంగళవారం రోజున పరిసరాల శుభ్రత, పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ!!అశోక్ కుమార్, ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఈ సామాజిక బాధ్యతాయుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో, స్టేషన్ పరిసర ప్రాంతాల్లో సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని శ్రమదానం చేశారు. స్టేషన్ ప్రాంగణంలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, మొక్కలకు పాదులు తీసి పచ్చదనాన్ని కాపాడేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్!!సుధాకర్, సబ్ ఇన్స్పెక్టర్!!ఉమాసాగర్ జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని, అలాగే పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.



# ఆరు గ్యారంటీలను అమలు పరచాలని తాసిల్దార్ కు వినతి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం చేపట్టి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో బిజెపి బిజెవైఎం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీల అమలు కోసం మంగళవారం నిరసన కార్యక్రమాలను చేపట్టింది. ఈ సందర్భంగా మెట్పల్లి తాసిల్దార్ కార్యాలయంలో ధర్నాకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి బిజెవైఎం శ్రేణులు బైఠాయించారు. అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్,



మండల అధ్యక్షులు కొమ్ముల రాజు పాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల జరిగేవరకు బిజెపి పోరాటం చేస్తుందన్నారు. మోసపూరిత హామీలను ప్రజలకు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దించే వరకు బిజెపి ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికేల నవీన్, సీనియర్ నాయకులు బద్దం గంగాధర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకేట విజయ్, నాయకులు, కౌన్సిలర్లు పన్నాల రాఘవరెడ్డి, ధర్మపురి వేణు, అరిసె మురళి, బోడ్ల నాగేష్, అరిగెల రాకేష్, బోడ్ల ఆనంద్, పుడుకారపు కిషోర్ రెడ్డి, తోకల సత్యనారాయణ, కొయ్యల లక్ష్మణ్, అనిల్ గౌడ్, తల్లోజి భాస్కర్, సిరిసిల్ల అర్జున్, తప్పెట రజని, కలిగోట శ్రీకాంత్, బొడ్ల రాహుల్, మేడ్పల్యాల రవి, కాట్పల్లి సురేష్ రెడ్డి, జంగిటి శ్రీధర్, మల్లేష్ యాదవ్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## సేవల్లో ఉమ్మడి జిల్లాలోనే మెట్ పల్లి లయన్స్ క్లబ్ ముందంజ

### లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోదండరాం



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి లయన్స్ క్లబ్ సేవల్లో ఉమ్మడి జిల్లాలోనే ముందుందని లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ కోదండరాం అన్నారు. మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వర్గీయ గోపిడి స్మారకార్థం పాత బస్టాండ్ లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని డిస్టిక్ గవర్నర్ కోదండరాం మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ 100 దేశాలకు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు, సెక్రటరీ సుర్కంటి జైపాల్ రెడ్డి, ట్రెజరర్ వేముల వాడ చంద్రశేఖర్, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్, ఇల్లెందుల శ్రీనివాస్, దొంతుల ఆంజనేయులు, గోపిడి జీవన్ రెడ్డి, డాక్టర్ ఆనంద్ బాబు, కోట విజయ్, నాంపల్లి వేణుగోపాల్, ఇల్లెందుల కిషన్, మల్లేష్, రాకేష్, రమేష్, రఘుపతిరావు, ఆల్ రౌండర్ గంగాధర్ పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ దొంగల అరెస్ట్

### రిమాండ్ కు తరలింపు




**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి పట్టణంలోని ఆదర్శనగర్ లో పర్వేస్ అహ్మద్ కు చెందిన మోటార్ సైకిల్ తన ఇంటి ముందు పార్కు చేసి ఉంచగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు. కాగా మంగళవారం డిపో ఏరియాలో వెహికల్ చెకింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు కనిపించగా వారిని చాకచక్యంగా పోలీసులు పట్టుకుని విచారించగా ఖానాపూర్ కు చెందిన మైనర్ బాలుడు అలాగే నిర్మల్ కు చెందిన సప్దర్ అలీ ఖాన్ లు మోటార్ సైకిల్ దొంగలుగా గుర్తించారు. వారిని విచారించగా పట్టణంలోని ఆదర్శనగర్ లో కెటిఎమ్ బైకు ను తామె దొంగిలించామని నేరము ఒప్పుకోవడంతో... సాక్షుల సమక్షంలో బైక్ ను స్వాధీనం చేసుకొని ఇద్దరు దొంగల్లో ఒక వ్యక్తి పరారీ లో ఉండగా సప్దర్ అలీ ఖాన్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

## త్వరలో బార్ అసోసియేషన్ ఎన్నికలు

**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:** మెట్ పల్లి బార్ అసోసియేషన్ 202627 సంవత్సరానికి గాను త్వరలో ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ బార్ కౌన్సిల్ ఆదేశాల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు మంగళవారం అత్యవసర ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగ్ జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు నిర్వహించేదుకు సీనియర్ న్యాయవాదులు అయినా జిల్లా వెంకటేశ్వర్లు, ఏలేటి శ్రీనివాస్ రెడ్డి, పుప్పాల భాను మూర్తిలను ఎన్నికల అధికారులుగా నియమించినట్లు తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాలు ప్రకారం మహిళా రిజర్వేషన్ కల్పించాం అని తెలిపారు. ఎన్నికల అధికారులు బార్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని, ఇందుకు సంబందించిన నియామక పత్రం మరియు ఓటరు లిస్ట్ వారికి అందించామని తెలిపారు . ఈ సమావేశం లో ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్, కోశాధికారి పడిగేల శ్రీనివాస్, గ్రంధాలయం కార్యదర్శి పులి నర్సయ్య, మహిళా ప్రతినిధి ఆకుల మానస, సభ్యులు అలాల సత్యనారాయణ, కట్టా నర్సాగౌడ్, ఒగులపు శేఖర్, గజ భీంకర్ వెంకటేష్, మన్నె గంగాధర్, గురిజెలా గోపి ఉన్నారు.




## గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి..

### జగిత్యాల హిందూ వాహిని



**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:** జగిత్యాలలో విచ్చల విడిగా గోవులను, గో సంతతిని అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వ అనుమతి లేని కబేలాలలో వదిస్తున్నారని మంగళవారం నాడు హిందూ వాహిని ఆధ్వర్యంలో సభ్యులు జిల్లా కలెక్టర్ ఎస్పీలకు వినతి పత్రాలు అందించారు. జగిత్యాల జిల్లా చిల్వకోడూరు నుండి ఆసిఫాబాద్ జిల్లా కౌటాల నుండి వేల సంఖ్య లో ఆరోగ్యకరమైన ఆవులు, పశువులను తరలిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో గోసంతతి విక్రయాలను నిరోధించి, గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని జగిత్యాల జిల్లా హిందూ వాహిని కమిటీ సభ్యులు వేముల సంతోశ్, గట్ల ప్రతాప్ కుమార్, మ్యాన కైలాసపతి, మునేందర్,దశరథ్, జిట్టవేణి అరుణ్, నరేందర్,రాపర్తి వెంకటేశ్,హరీశ్ లు కలెక్టర్, ఎస్పీ ని కలిసి వినతి పత్రం అందజేశారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం విద్యార్థుల పోస్టల్ కార్డు ఉద్యమం

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** ప్లాస్టిక్ వద్దు పర్యావరణహితమే ముద్దు అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణ కోసం సీనియర్ న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి వినూత్న ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. తన సొంత గ్రామమైన గుల్లపేటలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులను ఏకం చేస్తూ ప్లాస్టిక్ నివారణపై స్ఫూర్తిని రగిలించారు. ఈ ఉద్యమంలో భాగంగా గ్రామ విద్యార్థులు తెలంగాణలోని 119 మంది ఎమ్మెల్యేలకు వ్యక్తిగతంగా పోస్టల్ కార్డులు రాశారు.ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, నివారణకు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై తమ విన్నపాలను ప్రజాప్రతినిధులకు చేరవేశారు.చిన్న వయసులోనే పర్యావరణం పట్ల విద్యార్థులు చూపుతున్న చొరవ అందరినీ ఆకట్టుకుంది.మధుసూదన్ రెడ్డి పిలుపు మేరకు గుల్లపేట గ్రామస్తులందరూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రిస్తామని,పర్యావరణ హితమైన పద్ధతులను పాటిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. సామాజిక బాధ్యతతో ఈ ఉద్యమాన్ని నడిపిస్తున్న మధుసూదన్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మంచాల మేఘన,గంగాధరి రక్షిత, కనికరపు హన్సిత, గంగాధరి సాహిత్య, గొల్లపల్లి హాసిని, గుజ్జేటి వర్షిత,గంగాధరి వంశీ తదితరులు పాల్గొని ప్లాస్టిక్ రహిత సమాజం కోసం నినదించారు.



## వీర హనుమాన్ విజయ యాత్ర కరపత్రం ఆవిష్కరణ

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఈనెల 30న నిర్వహించబోయే వీర హనుమాన్ విజయాత్ర కరపత్రాన్ని మంగళవారం పట్టణంలోని ఖాదీ హనుమాన్ ఆలయం ఆవరణలో ఆవిష్కరించారు. ఇట్టి యాత్ర సాయంత్రం నాలుగు గంటలకు వట్టి వాగు మహాలక్ష్మి ఆలయం నుండి పాత బస్టాండ్ మీదుగా అయ్యప్ప దేవాలయం వరకు వీర హనుమాన్ విజయాత్ర నిర్వహించబడునని తెలిపారు కార్యక్రమానికి వేల సంఖ్యలో హనుమాన్ మాలదారులు, హిందూ బంధువులు, భక్తులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో న్యూసెన్స్ చేస్తున్న వారిపై పోలీసుల కొరడా

### ముంబై మాల్ ఎదుట అల్లరి చేస్తున్న వ్యక్తుల అరెస్ట్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.** జగిత్యాల,పట్టణంలోని కరీంనగర్ రోడ్డులో బహిరంగంగా న్యూసెన్స్ సృష్టిస్తున్న పలువురు వ్యక్తులపై జగిత్యాల పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.మంగళవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో,కరీంనగర్ ప్రధాన రహదారిపై ఉ న్నముంబై షాపింగ్ మాల్ ఎదురుగా కొంతమంది వ్యక్తులు అసభ్యంగా ప్రవర్తిస్తూ,స్థానికులకు ,బాటసారులకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న జగిత్యాల పట్టణ పోలీసులు అల్లరి చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించినందుకు గాను వారిపై టౌన్ న్యూసెన్స్ కేసు నమోదు చేసినట్లు పట్టణ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ తెలిపారు.పట్టణంలో ఎవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ క్రియేట్ చేయవద్దని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.




## సాహిత్యం గంగా ప్రవాహం... భవిష్యత్ తరాలకు కవులే మార్గదర్శకులు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

సాహిత్యం నిరంతర గంగా ప్రవాహం లాంటిదని, సమాజ హితం కోరే కవులు భవిష్యత్ తరాలకు ఎల్లప్పుడూ మార్గదర్శకులుగా నిలవాలని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడారు. సిరిసిల్ల సాహితీ సమితి, మానేరు స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉగాది పండుగను పురస్కరించుకుని స్థానిక గాంధీనగర్‌లోని భక్త విశలేశ్వర హనుమాన్ దేవాలయంలో కవి సమ్మేళనంకి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ నాగేంద్ర చారి కవులను ఉద్దేశించి ప్రసంగించారు. సమాజానికి దిశానిర్దేశం నేటి యువత తప్పుదారి పట్టకుండా సన్మార్గంలో నడిపించే బాధ్యత కవులు, రచయితలపై ఉందన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలు, హింసను అరికట్టడానికి కవితల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల గతాన్ని గుర్తుచేస్తూ: కార్మిక క్షేత్రమైన సిరిసిల్లలో గతంలో నేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సమయంలో.. "ఆత్మహత్యలు వద్దు, అండగా మేమున్నాం" అంటూ కవులు గోడల మీద రాసిన కొటేషన్లు సమాజాన్ని, ప్రభుత్వాన్ని ఎంతగానో కదిలించాయని గుర్తుచేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మన సంస్కృతీ సంప్రదాయాలను, తెలుగు భాషను



బతికించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని స్పష్టం చేశారు. మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డాక్టర్ చింతోజీ భాస్కర్ మాట్లాడుతూ, నేటి యువత డ్రగ్స్, స్మార్ట్‌ఫోన్లకు బానిసలై నేరాలకు పాల్పడుతున్నారని, ఇది తల్లులకు గర్భశోకాన్ని మిగులుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 18 ఏళ్లుగా తమ సంస్థ పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నివారణ, ఉచిత మట్టి గణపతుల పంపిణీ లాంటి సేవా కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు. సెల్ ఫోన్లకు అలవాటు పడి పుస్తక పఠనం కనుమరుగవుతోందని, పిల్లల్లో చిన్నప్పటి నుంచే మంచి లక్షణాలు పెంపొందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమం అనంతరం డీఎస్పీ నాగేంద్ర చారితో పాటు పలువురు కవులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సమ్మేళనంలో సిరిసిల్ల సాహితీ సమితి గౌరవాధ్యక్షులు పోరండ్ల మురళీధర్, వెంగళ లక్ష్మణ్, నేరోజు రమేష్, ఆడెపు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద ఆశా వర్కర్ల మహా ధర్నా

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రూ. 26,000 కనీస వేతనం ప్రకటించి, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మూశం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పలు డిమాండ్ల సాధన కోసం రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ వద్ద ఆశా వర్కర్లు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ. 50 లక్షల ప్రమాద బీమా కల్పించాలని, పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, అనారోగ్యానికి గురిచేస్తున్న లెప్రసీ, టీబీ సర్వేలను రద్దు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించి, ఆశాలపై విపరీతంగా పనిభారం మోపుతోందని విమర్శించారు. అధికారుల వేధింపులతో పాటు, టీబీ పేషెంట్ల తెమడ తీసే పనుల వల్ల ఆశాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డిమాండ్లు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, నాయకులు ఎలిగేటి రాజశేఖర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఆడే రజిత, ఆశా యూనియన్ నాయకురాళ్లు జయశీల, భారతి, రాణి, గాయత్రి, జమున, లత, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు లాభాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

రైతులు ఆయిల్ పామ్ సాగు చేసి అధిక లాభాలు పొందాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వంతడుపుల, అనంతారం, రేపాక, ఓబులాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన మెఘా ప్లాంటేషన్ కార్యక్రమం లోపాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడి, లాభాలు వస్తాయని తెలిపారు. ఆయిల్ పామ్ లో అంతర పంటలుగా కూరగాయలు, మొక్క జొన్న, పూల మొక్కలు ఇతర పంటలు సాగు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్, ఇతర సబ్సిడీలు ఉన్నాయని తెలిపారు. పంటకు మంచి మద్దతు ధర వస్తుందని వివరించారు. పంట ఉత్పత్తి సేకరణకు ఎలాంటి ఇబ్బంది లేదని, ప్రతి మండలం నుంచి కొనుగోలు చేస్తారని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు ఇప్పటికే పీఏసీఎస్ లలో రైతులకు అవగాహన కల్పించామని,



వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు లక్ష్యం నిర్దేశించామని తెలిపారు. ఆదర్శనీయమైన రైతులు ముందుకు వస్తున్నారని, మిగతా వారు కూడా సాగు చేయాలని పిలుపు ఇచ్చారు. జిల్లాకు దగ్గరలోనే సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఈ నెల 22 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించ నున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, తహసీల్దార్ ఫరూఖ్, తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలిగృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, గ్రామ సమాఖ్య, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, టాయిలెట్ల నిర్మాణాలపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఏఈ పీఆర్, హౌసింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసుకునేలా సహకారం అందించాలని సూచించారు. తుది దశలో ఉన్న ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఈ నెల ఆఖరున మెగా గృహ ప్రవేశ



కార్యక్రమానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో గ్రామ సమాఖ్య భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్ర భవనాల పనులను పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సద్వినియోగం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఆర్డీఓ గీత, హౌసింగ్ డీఈ సాజిద్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, చందుర్తి మండల ప్రత్యేక అధికారి, పశు వైద్య, సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రేవంతన్నా కా సహారా - మిస్కీన్ కు లబ్ధిదారుల ఎంపిక

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ మైనారిటీల సంక్షేమం కోసం మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం పొందుపరచిన రేవంతన్నా కా సహారా - మిస్కీన్‌ల కోసం పథకం కోసం లబ్దిదారుల ఎంపికను మంగళవారం నిర్వహించారు. జిల్లాలోని ఫఖీర్/దూదేకుల/దూదేకుల ముస్లిం కమ్యూనిటీ అభ్యున్నతి, సంక్షేమం కోసం మోపెడ్‌లు, బైక్, ఈ బైక్‌లను అందించేందుకు జిల్లాకు కేటాయించిన లక్ష్యం (5) అనుసారంగా ఐదుగురు లబ్దిదారులను జిల్లా స్క్రీనింగ్ కం సెలక్షన్ కమిటీ సభ్యుల సమక్షంలో కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి తదితరులు ఉన్నారు.

## పన్నులు 100 శాతం వసూలు చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇంటి, భవనాల పన్ను 100 శాతం వసూలు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు, ఇంటి పన్ను వసూలు, పారిశుధ్య పనులు, నీటి సరఫరా, మున్సిపల్ బడ్జెట్, తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు, టీపీవోలు ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఇంటి, భవనాల పన్ను లక్ష్యం రూ. 6 కోట్ల 99 లక్షలు కు 5 కోట్ల 66 లక్షలు వసూలు అయ్యాయని, వేములవాడ మున్సిపల్ పరిధిలో రూ. 4 కోట్ల 54 లక్షలు లక్ష్యం ను రూ. 3 కోట్ల 18 లక్షలు వసూలు అయ్యాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ లక్ష్యం మేరకు పన్నులు వసూలు చేయించాలని ఆదేశించారు. దీంతో 15 వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. రెండు మున్సిపాలిటీల పరిధిలో నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సూచించారు. బోర్లకు మరమ్మత్తు చేయించాలని, పైప్ లైన్ లీకేజీ లేకుండా చూడాలని ఆదేశించారు. పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. పబ్లిక్ పార్క్ ల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ఏబీసీ కేంద్రాలను ప్రారంభించాలని సూచించారు. సెగ్రిగేషన్ షెడ్ల వినియోగంలోకి తీసుకురావాలని, తడి, పొడి చెత్త వేరు చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్

## గౌడ సంఘం భవనం నిర్మాణానికి కృషి చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో గౌడ సంక్షేమ సంఘం భవనం నిర్మాణానికి గౌడ సోదరులు అందరూ ఐక్యంగా కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ రేణుకా దేవి ఫంక్షన్ హాల్ లో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గౌడ సామాజికవర్గ కౌన్సిలర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు బుర్ర నారాయణ గౌడ్, బోల్గం వైష్ణవి నాగరాజు గౌడ్, బుర్ర మల్లికార్జున్ గౌడ్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గౌడ సంఘం కు కేటాయించిన రెండు ఎకరాల స్థలంలో భవనం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గౌడ సంఘం సభ్యులు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ హాస్టల్ ఉపాధ్యక్షుడు పరకాల లక్ష్మణ్ గౌడ్, జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణ గౌడ్, గీతా కార్మిక సంఘాల ప్రతినిధులు బండారి శ్రీనివాస్ గౌడ్, బాలసాని అంజయ్య గౌడ్, పరకాల అంజయ్య గౌడ్, బుర్ర కిషోర్ గౌడ్, విక్కుర్తి పరశురాములు గౌడ్, బుర్ర రామచంద్రం గౌడ్, బాలసాని యాదయ్య గౌడ్, బెజ్జారపు కిషోర్ గౌడ్, తీగల మల్లేశం గౌడ్, బుర్ర చిన్న అంజయ్య గౌడ్, బండారి రామచంద్రం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త

:ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. గంభీరావుపేట మండలం నర్మాల రైతు వేదికలో మంగళవారం ఏటీఎంఏ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించగా, సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రదీప్ కుమార్, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సందీప్ కుమార్ లు పాల్గొన్నారు. సహజ వ్యవసాయం ప్రాముఖ్యత, ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహం మరియు యూరియా వినియోగాన్ని తగ్గించే విధానాలపై రైతులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, నేల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు సహజ పద్ధతులను అవలంబించాలని సూచించారు. కార్యక్రమంలో నర్మాల సర్పంచ్ రాజాబోయిన అర్చన, ఉప సర్పంచ్ సుదర్శన్, కోళ్ల మద్ది సర్పంచ్ ఎడబోయిన దిలీప్, ఉప సర్పంచ్ లక్ష్మణ్ లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు. ఆయా గ్రామాలకు చెందిన రైతులు వివిధ వ్యవసాయ అంశాలపై ఆసక్తిగా విని వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# బాధితుల వద్దకే ఆన్లైన్ ఎఫ్ఐఆర్ ద్వారా కేసుల నమోదు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సంఘటనా స్థలంలోనే ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్**

**- జిల్లాలో ఇప్పటివరకు 5 కేసులు నమోదు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజలకు మరింత వేగవంతమైన, సౌకర్యవంతమైన పోలీస్ సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ కీలక ముందడుగు వేసిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు కొన్ని ప్రత్యేక నేరాల్లో బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా, వారి వద్దకే వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేసే "ఆన్లైన్ ఎఫ్ఐఆర్" విధానాన్ని జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నామని అన్నారు. నేరం జరిగిన తరువాత శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్న బాధితులకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లడం ఒక భారంగా మారకూడదనే ఉద్దేశంతో ఈ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో ఈ విధానం అమలులో ఉందని తెలిపారు. ఇప్పటికే ఈ విధానం ద్వారా జిల్లాలో 5 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని



బాధితుల వద్ద నుంచే ఫిర్యాదును స్వీకరిస్తారు. ఫిర్యాదుదారులు డయల్ 100కు కాల్ చేసినా, నేరుగా సమాచారం ఇచ్చినా వెంటనే స్పందించి ట్యాబ్‌ల ద్వారా ఆన్లైన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు. రోడ్డు ప్రమాదాలు, గొడవలు వంటి ఘటనల్లో గాయపడిన వారికి తక్షణ వైద్యసాయం అందిస్తూ ఆసుపత్రికి తరలిస్తారు. ఈ ఆన్లైన్ ఎఫ్ఐఆర్ విధానం ద్వారా రోడ్డు ప్రమాదాలు, గొడవలు, దొంగతనాలు, భార్యాభర్తల వివాదాలు, వేధింపులు, అనుమానాస్పద మృతులు వంటి కేసులను సంఘటనా స్థలంలోనే తక్షణం నమోదు చేసే అవకాశం కలుగుతుంది. ఈ విధానం ద్వారా బాధితులకు త్వరిత న్యాయం అందించడమే కాకుండా, పోలీస్ సేవలపై ప్రజల నమ్మకం మరింత పెరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.

# జగిత్యాలలో న్యూసెన్స్ చేసిన వారిపై కొరడా

**పలువురుని అరెస్టు చేసిన పోలీసులు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల, జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డులో బహిరంగంగా న్యూసెన్స్ సృష్టిస్తున్న పలువురు వ్యక్తులపై జగిత్యాల పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో, కరీంనగర్ ప్రధాన రహదారిపై ఉ!!న్నముంబై షాపింగ్ మాల్ ఎదురుగా కొంతమంది వ్యక్తులు అసభ్యంగా ప్రవర్తిస్తూ, స్థానికులకు, బాటసారులకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న జగిత్యాల పట్టణ పోలీసులు అల్లరి చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించినందుకు గాను వారిపై!!టౌన్ న్యూసెన్స్ కేసు!!నమోదు చేసినట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్!!పి. కరుణాకర్ తెలిపారు. పట్టణంలో ఎవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ క్రియేట్ చేయవద్దని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ రెండవ విడత మూల్యాంకనం ప్రారంభం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 18 .03.2026 బుధవారం నుండి రెండవ విడత మూల్యాంకనము ప్రారంభమవుతుంది అని క్యాంప్ ఆఫీసర్ బి నారాయణ తెలిపారు రెండవ విడతలో భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రం మరియు అర్థశాస్త్రము సబ్జెక్టులలో మూల్యాంకనము ప్రారంభించబడుతుంది ప్రభుత్వ, ప్రైవేటు, మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల, మైనారిటీ కళాశాల, సోషల్ వెల్ఫేర్, టీస్ వెల్ఫేర్, కస్తూర్బా గాంధీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు పై సబ్జెక్ట్స్ బోధించేవారు విధిగా మూల్యాంకన కేంద్రంలో పనిచేయుటకు ఉదయము 10 గంటలకు హాజరుకావలెను. మీ కళాశాల లాగిన్లలో గల ఆర్డర్స్ను డౌన్లోడ్ చేసుకుని ప్రిన్సిపాల్ ద్వారా రిలీవింగ్ ఆర్డర్ను తీసుకొని 18.03.2026 బుధవారం రోజున హాజరు కాగలరు. ఎవరైనా అధ్యాపకుల ఆర్డర్స్ కళాశాల లాగిన్లలో గనక లేనప్పుడు కళాశాల నుండి రిలీవింగ్ ఆర్డర్తో క్యాంప్ ఆఫీసర్ ని సంప్రదించగలరు మూల్యాంకన విధులలో ఎవరికి మినహాయింపు లేదని ఆర్డర్స్ వచ్చిన ప్రతి ఒక్కరూ విధులలో చేరవలసిందిగా టి జి బి ఐ నిబంధనల ప్రకారం విధులలో పాల్గొనని వారి పై చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

# వంజరిపల్లి లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో మార్చి 10 నుండి ఏప్రిల్ 9 వరకు జరుగుతున్నటువంటి ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలం రూరల్ వంజరి పల్లె గ్రామంలో మంగళవారం రోజున 16 తెల్ల జాతి పశువులకు 194 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సహాయ సంచాలకులు డాక్టర్ బి నరేష్ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మ క్రిమి సూక్ష్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించు కోవాలని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ తిరుపతి గౌడ్ పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు విశాల్ నరేష్ జ్యోతి, ఆఫీస్ సబార్డినేట్స్ రాజు అనిత గంగయ్య రాములు వెంకటమ్మ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అంతర్జాతీయ విషయాలపై అవగాహన పెంపొందించాలి

**అదనపు కలెక్టర్ బిఎస్ లతా**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విద్యార్థులలో అంతర్జాతీయ అంశాలపై అవగాహన పెంపొందించేందుకు జిల్లా విద్యాశాఖ , జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం నమూనా ఐక్యరాజ్యసమితి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్. లత మాట్లాడుతూ వనరులపై అధిపత్యము కోసమే అనేక యుద్ధాలు జరిగాయని ప్రస్తుతం కూడా చమురుపై ఆధిపత్యం కోసం యుద్ధాలు జరుగుతున్నాయని తెలిపి మనం ఇతరులపై ఆధారపడకుండా మనకు మనమే అనగా ప్రతి గ్రామం స్వయం సమృద్ధి సాధించేలా విద్యార్థులందరూ కృషి చేయాలని ఆశించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధ వాతావరణం లో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని, ప్రపంచశాంతిని కాపాడటంలో అంతర్జాతీయ సంస్థలు కీలక పాత్ర పోషించాలని లేదంటే మూడవ ప్రపంచ యుద్ధం సంభవిస్తే ప్రపంచం మొత్తం అంతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించి పిల్లలు ఇట్టి కార్యక్రమంలో పలు విషయాలపై అవగాహన చేసుకుంటే అవి ఉపయోగకరంగా ఉండి భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము మాట్లాడుతూ తక్కువ సమయంలో విద్యార్థులను సిద్ధం చేసి పిల్లలకు మంచి మార్గదర్శనం చేసిన ఉపాధ్యాయులను చురుకుగా పాల్గొన్న విద్యార్థులను అభినందించి ఇటువంటి కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలు తరతరాలకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుండి వివిధ దేశాల ప్రతినిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు చంద్రశేఖర్ రెడ్డి , సత్యనారాయణ, నీరజా, మహేష్ లు మరియు జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఫోరం అధ్యక్షుడు జోగ రవి ,కార్యదర్శి దాసరి రామస్వామి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు భోనగిరి దేవయ్య కొమరయ్య , మహేష్, జక్కుల రవి అజీమ్, పద్మ, సతీష్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

**బీర్ పూర్ బీజేపీ ఆధ్వర్యం లో**

**తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత**

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో మండల బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను అమలు చేయాలని నిరసిస్తూ బీర్ పూర్ తహసిల్దార్ సుజాత కి వినతి పత్రం అందజేసి నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఆడెపు నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు గర్శకుర్తి రమేష్, బండారి రవి, మామిడిపెల్లి లింగన్న, జేగిసెట్టి శ్రీనివాస్, కస్తూరి లక్ష్మణ్, ఉయ్యాల స్వామి, కొండ మల్లేష్, మ్యడ మల్లేష్, ఆడేపు అశోక్, బూస సత్యం, రాఘువీర్ రెడ్డి మరియు బీజేపీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను హామీలను గాలికి వదిలేసిందని , రైతులకు రైతుబంధు మరియు బోనస్ రూపాయలు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని , కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పిన మాట ప్రకారం ఇవ్వాలని అన్ని హామీలను అమలు చేయాలని పేర్కొన్నారు.

# ఆమ్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ శ్రీనివాస్

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో ని తాళ్ళ ధర్మారం గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఆమ్ సెంటర్ లో రికార్డులను పరిశీలించారు. సరైన విధంగా సమయపాలన పాటించాలని రికార్డ్స్ ప్రాపర్ గా మెయింటైన్ చేయాలని సూచించారు. గ్రామ ప్రజలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని సరైన సమయంలో వైద్య సహాయం అందించాలని వారికి సంబంధించి ఎటువంటి



సందేహాలు ఉన్న నివృత్తి చేయాలని ప్రభుత్వ ఆస్పత్రులలో అన్ని రకాల వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నట్లు తెలియజెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కుదుస్, సూపర్వైజర్ తార, ఎంఎల్ హెచ్పి సీత, మరియు ఏ ఎన్ ఎం లు పాల్గొన్నారు.

# జనగణనపై పూర్తి అవగాహనతో ముందుకెళ్లాలి

### కలెక్టర్ చిత్రా మిశ్రా

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

జనగణన2027 కోసం ఏర్పాటుచేసిన శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని స్పష్టమైన అవగాహనతో ముందుకెళ్లాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు సూచించారు. 2027 జనగణనపై అధికారులకు కలెక్టరేట్ లోని మర్రి చిన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ఈనెల 15 నుండి చార్జ్ ఆఫీసర్లు, అదనపు ఛార్జ్ అధికారులు, జిల్లా అదనపు సెన్సెస్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మంగళవారం హాజరైన కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జనగణన కోసం సూచించిన ఆప్ రిజిస్ట్రేషన్, పనితీరు తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు వస్తుంటాయని, ఉన్నతాధికారులను సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకొని పకడ్బందీగా సర్వే నిర్వహించాలని అన్నారు. టెక్నికల్ అంశాలు, నియమ నిబంధనలు స్పష్టంగా తెలుసుకోవాలని, నవీకరించిన మార్గదర్శకాలను పాటించాలని అధికారులకు సూచించారు. శిక్షణ ఇచ్చేవారు అధికారుల సందేహాలు నివృత్తి చేయాలని, ప్రతి అంశంపై క్షుణ్ణంగా వివరించాలని తెలిపారు. మండల చార్జ్ అధికారులుగా తహసిల్దార్లు, అదనకు చార్జ్ అధికారులుగా నాయబ్ తహసిల్దార్లు, పట్టణ చార్జ్ అధికారులుగా మున్సిపల్ కమిషనర్లు, అదనపు ఛార్జ్ అధికారులుగా టౌన్ ప్లానింగ్ అధికారులు, జిల్లా అదనపు సెన్సెస్ అధికారులుగా జిల్లా స్థాయి అధికారులు శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్,సిపిఓ రామ్ దత్తారెడ్డి,ు ఉన్నారు.



## ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

### రోడ్డు భద్రతకు ప్రాధాన్యం కలెక్టర్ చిత్రా మిశ్రా

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

వివిధ శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు భద్రతా చర్యలు తీసుకుంటూ ప్రమాదాలు నివారించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ప్రమాదాలు జరిగే చోట్లను గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో, రహదారుల్లో రోడ్లు, డ్రైనేజీలు మరమ్మతులు సమయంలో వాహనదారులు గుర్తించేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొన్ని పనులు దీర్ఘకాలం పాటు జరిగే అవకాశం ఉన్నందున అక్కడ వాహన ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాల్లో బాధితులకు తక్షణ వైద్య సాయం అందేలా ఆసుపత్రులకు ఆదేశాలు జారీ చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ పేరుతో రోడ్డు భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అందువల్ల అధికారులు రోడ్డు భద్రతపై దృష్టి పెట్టాలన్నారు. ప్రమాదకర మలుపులు, సిగ్నలింగ్ పై దృష్టి సారించాలని , రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో 24 ప్రమాదాలు ఎక్కువగా జరిగే చోట్లు ఉన్నాయని తెలిపారు. హెచ్చరిక బోర్డులు, రోడ్డు వైపు పెరిగిన కొమ్మలు కత్తిరించడం తదితర చర్యల ద్వారా ప్రమాదాలు నివారించాలని సూచించారు. నగరంలో బ్లికింగ్ బల్బులు, జంక్షన్లలో సిగ్నలింగ్, లైటింగ్ వ్యవస్థ కు సంబంధించి పలు సూచనలు చేశారు. జగిత్యాల రోడ్డుకు ఇరు ప్రక్కల పొదలు, కొమ్మలను తొలగించడం ద్వారా ప్రమాదాలను నివారించగలమని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఆర్టిఏ కమిటీ మెంబర్ పడాల రాహుల్, రోడ్లు భవనాల శాఖ ఈఈ నరసింహచారి, తదితరులు పాల్గొన్నారు.




## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

మహమ్మద్ ప్రవక్త బోధనలు చాలా విలువైనవని, మానవ శ్రేయస్సుకై ఉపకరిస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్ ఫంక్షన్ ప్యాలెస్ లో పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు చేసేటువంటి కఠినమైన ఉపవాస దీక్ష చాలా సత్ఫలితాలు ఇస్తాయన్నారు. జీవితంలో విజయాలు అందిస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. విఎన్ఆర్ ఫౌండేషన్ ఆరంభం నాటి నుండి ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రవక్త ఆశీస్సులు ప్రతి ఒక్కరి మీద ఉండాలని, సమాజ శ్రేయస్సుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముస్లిం సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోసుధా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ కుమార్, ముస్లిం మత పెద్దలుమైనార్టీ కార్పోరేటర్లు పాల్గొన్నారు.



## విద్యుత్ కార్మికుల సమ్మె నోటీస్

### ఏప్రిల్ 8 నుంచి నిరవధిక సమ్మె

*కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:*

తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ల ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్, అన్ మ్యాన్డ్, పీస్ రేటు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సమ్మె నోటీసులు అందజేశారు. తెలంగాణ జెన్ కో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ హరీష్, తెలంగాణ ఎన్పిడిసియల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కు జేఏసీ రాష్ట్ర నాయకులు సమ్మె నోటీసులు అందజేసినట్లు ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. 20 నుంచి 25 సంవత్సరాలుగా విద్యుత్ సంస్థలను నమ్ముకుని పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, యాజమాన్యాలు వెంటనే పరిష్కరించాలని జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే దశలవారీగా ఉద్యమాలు చేపడతామన్నారు. మార్చి 26, 30 తేదీల్లో డివిజన్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, ఏప్రిల్ 2న సర్కిల్ కార్యాలయాల వద్ద వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 4న పాల్వంచలో జెన్‌కో గేట్ వద్ద ధర్నా, ఏప్రిల్ 7న వరంగల్‌లో మహా ధర్నా చేపడతామని పేర్కొన్నారు. స్పందన లేకపోతే ఏప్రిల్ 8 ఉదయం 9 గంటల నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని జేఏసీ నాయకులు ప్రకటించారు. రాష్ట్ర కోకన్వీనర్ చందర్ సింగ్ ఠాకూర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త



## వృద్ధుల,దివ్యాంగుల ఆశ్రమంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

కిసాన్ నగర్ లోని ప్రభుత్వ వృద్ధుల,దివ్యాంగుల ఆశ్రమాన్ని కలెక్టర్ చిత్రా మిశ్రా మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వృద్ధుల నివాస గదులను, వంటగది, తాగునీటి వసతి, టాయిలెట్స్ పరిశీలించారు. గీజర్,



శుద్ధ జల యంత్రాల పనితీరును పరిశీలించారు. అనంతరం వృద్ధులు, దివ్యాంగులతో ముచ్చటించారు. భోజనం ఎలా ఉంటుందని, రుచిగా వండుతున్నారా అని, వసతిలో ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వారికి ట్రై సైకిల్ మరమ్మతులు చేయించాలని, చేతి కర్రలు అందజేయాలని కలెక్టర్ దివ్యాంగుల శాఖ అధికారులను ఆదేశించారు. ఆశ్రమంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, మరమ్మతులు చేయించి పెయింటింగ్ వేయించాలని తెలిపారు. వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ ఉండాలని అన్నారు. డైట్ మెనూ కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సూపరింటెండెంట్ నర్మద, వార్డెన్ రాధిక ఉన్నారు.

## జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పై అవగాహన సదస్సు.

*వీణ వంక,ప్రభాత వార్త:*

వీణ వంక మండలం లోని వల్భాపూరూ గ్రామ రైతు వేదికలో రైతు నేస్తం కార్య క్రమములో భాగంగా మంగళవారం జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పై మండలములోని బేతిగల్,కనపర్తి ,వల్భాపూర్




గ్రామాల రైతులకు అవగాహన కల్పించి,125 మంది రైతులను ఎన్నుకొన్నట్లు వ్యవసాయాధికారి గణేష్ తెలిపారు. ఇందులో భాగంగా శాస్త్రవేత్తలు భూసార పరీక్షల యొక్క ప్రాముఖ్యత,జీవామృతం ,జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి,వాటి వాడకం వలన కలిగే లాభాల పై వివరించారు. అనంతరం రైతులకు వ్యవసాయ ప్రకృతి మిషన్ కిట్లు క్యాలెండర్,గుర్తింపు కార్డులు ,మిషన్ అవగాహన పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు అచ్యుత్,సంగీతో పాటు రైతులు పాల్గొన్నారు

## నల్లాల నుండి నీరు వృధాగా పోకుండా చూడాలి.....

### మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

నల్లాల నుండి నీరు వృధాగా పోకుండా ఆన్,ఆఫ్ వాల్వులు పెట్టుకోవాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డును వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ తో కలిసి



సందర్శించారు.వార్డులో పరువురు వార్డు ప్రజలు సిసి రోడ్డు కావాలని, సైడ్ డ్రైన్ చిన్నవిగా ఉన్నాయని వర్షాలు కురిస్తే నీరు ఇంటిలోకి వస్తాయని మరికొందరు నల్ల నీళ్ల తక్కువగా వస్తున్నాయని తెలుపగా చైర్మన్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎండాకాలం దృష్ట్యా పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి నివారించేందుకు మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, వాటర్ సప్లయ్ సిబ్బందితో కలిసి వార్డులలో ప్రతి ఇంటికి తిరిగి ఇంటి యజమానులకు,కిరాయిదారులకు,నల్ల నీళ్ల వృదాచేయకూడదని ఇంటికి తాళం వేసివున్న ఇళ్లలో నల్ల నీళ్ల వృధాగా పోకూడదని నల్లాలకు దమ్మీలు వేయడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా ఎవరి ఇంట్లో వారు నల్ల నీళ్ల వృధాగా పోకుండా చూసుకున్నట్లయితే వార్డులో చివరి ఇంటివారికి నల్ల నీళ్ల వెళ్ళే అవకాశం ఉంటుందని అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుతాడి తిరుపతి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సిఎల్ఆర్పి, ఆర్పి లు పాల్గొన్నారు.

## నాయిని చెరువు సుందరీకరణే లక్ష్యం.. మున్సిపల్ చైర్మన్

*జమ్మికుంట /హుజూరాబాద్, ప్రభాతవార్త :*

జమ్మికుంట పట్టణ పరిధిలో ఉన్నటువంటి నాయిని చెరువును



పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా పట్టణవాసులకు, మరియు చుట్టుపక్కల పల్లెవాసులు పట్టణానికి వస్తె ఒక చూడదగ్గ ప్రదేశంలా ఉండడం కోసం నాయిని చెరువు సుందరీకరణ కోసం అధికారులతో కలిసి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయిని చెరువును పర్యాటకులు సందర్శించే ఒక పర్యాటక ప్రాంతంలాగా సుందరీకరణ చేయాలని మంచి ఆహ్లాదకరమైన వాతావరణం కలిగినటువంటి ప్రదేశం కాబట్టి అతి త్వరలోనే ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకొస్తామని, నాయిని చెరువు సుందరీకరణే లక్ష ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ, ఏఈ, మున్సిపల్ ఏఈ వికాస్ తదితరులు పాల్గొన్నారు..

## ముస్లిం సోదరులకు ఇఫ్తారు విందు....

*వీణ వంక, ప్రభాతవార్త:*

వీణ వంక మండలం చల్లూరు గ్రామములో పవిత్ర రంజాన్ మాసాన్ని



పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తరపునమండల తహశీల్దార్ దాసరి రాజమల్లు మండలలో నీ ముస్లిం సోదరులకు చల్లూరు ఫంక్షన్ హాల్లో ఇఫ్తారు విందు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్, రెవెన్యూ పరిశీలకుడు నర్సయ్య, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, సోహెల్ తో మండలములోని ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో అంగండి వేలం.....

### రూ55.35లక్షలకు అంగడి దక్కించుకున్న ప్నొరడ్ల రమేష్..

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ అంగడి వేలం పాట రూ 55లక్షల 35వేలకు పరకాల గ్రామానికి చెందిన పోరండ్ల రమేష్ దక్కించుకున్నాడు. గతంలో (202526) 40లక్షల 61వేలకు ఇదే పోరండ్ల రమేష్ దక్కించుకోగా, నేడు నిర్వహించిన వేలం పాటలో పోటాపోటీగా వేలం పాట పాడి పోరండ్ల రమేష్ రూ 55లక్షల 35వేలకు దక్కించుకున్నట్లు మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్,



కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు తెలిపారు. రికార్డు స్థాయిలో వేలం పాట పాడి అంగడి దక్కించుకున్న పొరండ్ల రమేష్ కు మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్ ఐ భాస్కర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## డ్యూటీకి వెళ్లిన వృద్ధుడు శవమై ప్రత్యక్షం

### జగిత్యాల హనుమాన్ వాడలో ఘటన

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జగిత్యాల పట్టణంలోని హనుమాన్ వాడలో గల తవక్కల్ సామిల్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న ఓ వృద్ధుడు శవమై కనిపించడం స్థానికంగా కలకలం రేపింది.ఈ ఘటనపై జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెంది!!నపల్లె రాయనర్సు 66, హనుమాన్ వాడలోని తవక్కల్ సామిల్‌లో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.ఈ నెల 15వ తేదీన డ్యూటీకి వెళ్లిన రాయనర్సు తిరిగి ఇంటికి రాలేదు.కాగా,మార్చి 17.మంగళవారం ఉదయం సామిల్ యజమాని హుస్సేన్, పక్కనే ఉన్న మిషన్ కాంపౌండ్ ఖాళీ స్థలంలో రాయనర్సు మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.మృతుడి కుమారుడు పల్లె శివ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. తన తండ్రికి గత కొంతకాలంగా!!ఫిట్స్ వ్యాధి ఉన్నట్లు తెలిపారు ఈ క్రమంలోనే బహిర్భూమికి వెళ్లిన సమయంలో ఫిట్స్ వచ్చి కిందపడి మరణించి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు; .మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ కరుణాకర్ పేర్కొన్నారు.

## హుజూరాబాద్ వార్త



## గూడూరు లో, జిపిఎల్ క్రికెట్ టోర్నీ కప్‌సోని లీవెన్ కైవసం...

*కమలాపూర్: ప్రభాత వార్త.*

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో జరిగిన జిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో సోని లీవెన్ టోర్నీ కప్ గెలుపొందింది. రన్నరపుగా భగవాన్ బిల్డర్స్ నిలిచింది. ఈ టోర్నమెంట్‌ను గాజుల రమేష్ (చిన్న) స్పాన్సర్స్ తో నిర్వహించారు.జిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో దేశరాజపల్లి గ్రామానికి చెందిన సోని లేవన్ విజేతగా, శ్రీరాములపల్లె గ్రామానికి చెందిన భగవాన్ బిల్డర్స్ రన్నరపుగా నిలిచాయి. ఈ సందర్భంగా



సిఐ నవీన్ మాట్లాడుతూ, యువత క్రీడలలో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రావడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడల వలన మానసిక ఆరోగ్యం కూడా ఉంటుందని, శారీరక దృఢత్వం పెంపొందించేందుకు క్రీడలు దోహద పడతాయని అన్నారు.గ్రామం నుండి యువత క్రీడలలో జిల్లాస్థాయి నుండి జాతీయస్థాయికి ఎదగాలని కోరారు. ఇట్టి జిపిఎల్ టోర్నమెంట్ ను, గాజుల రమేష్ (చిన్న) స్పాన్సర్స్ తో, నిర్వహించినందుకు రమేష్ ను, సీఐ నవీన్ అభినందించాడు.గ్రామంలో ఇటీవల రమేష్ ఒక లక్ష రూపాయలకు పైగా తన సొంత ఖర్చులతో గ్రామంలో 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన విషయం గుర్తు చేశాడు. రమేష్ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరాడు.విజేతలకు సిఐ నవీన్ బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్‌ను స్పాన్సర్ చేసిన గాజుల రమేష్ (చిన్న) ను, సిఐ శాలువా తో సన్మానించారు.గూడూరు గ్రామంలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులందరికీ సిఐ నవీన్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దిలీప్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్, విష్ణు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వల్భాపూర్ లో పంచాయితీ అధికారి విచారణ.

*వీణ వంక: ప్రభాత వార్త.*

వీణ వంక మండలం వల్భాపూర్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన కామిడి శ్రీనివాస్ రెడ్డి ఇంటి నిర్మాణానికి గ్రామ పంచాయితీ నుండి అనుమతి పొంది ,సీడ్స్ గోడౌన్ నిర్మిస్తున్నారని అదే గ్రామానికి చెందిన బావు రాకేష్ తో పాటు మరికొంతమంది ఇటీవల జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయగా,ఆమె ఆదేశానుసారం మంగళవారం డివిజనల్ పంచాయితీ అధికారి శ్రీనివాస్ గ్రామ పంచాయతీ ఆవరణలో బహిరంగ విచారణ జరిపారు. విచారణ జరిపిన నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి పంపనున్నట్లు విచారణాధికారి శ్రీనివాస్ తెలిపారు.......విచారణకు కార్యదర్శి గైర్హాజర్..........వల్భాపూర్ గ్రామ వాసి శ్రీనివాస్ రెడ్డి కి ఇంటి నిర్మాణం కు గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజయ్యా అనుమతి ధృవీకరణ జారీ చేశారు.విచారణ హాజరైన విచారణాధికారి శ్రీనివాస్ ఎందుకు హాజరుకాలేదని, ,కా రో బార్ ను ప్రశ్నించగా ఆరోగ్యం బాగా లేదని ఆస్పత్రికి పోయినట్లు నా మెసేజ్ చేశాడని కారొబార్ తెలిపాడు.ఈ విచారణలో మండల పంచాయితీ అధికారి సురేందర్,గ్రామ సర్పంచ్ అందే శ్రీమతి,ఉప సర్పంచ్ నామని విజేందర్ ల తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



## 7వ వార్డులో అక్రమ ఓటర్ నమోదులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో అక్రమ ఓటర్ నమోదుపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలోని 7వ వార్డులో మునిసిపల్ కమీషనర్ పర్యవేక్షణలో పని చేస్తున్న బూతు లెవెల్ ఆఫీసర్ (బిఎల్ఓ) గా స్వయం సహాయక బృందంలో ఆర్ పి గా విధులు నిర్వహిస్తున్న అర్షియ అంజుమ్ తన విధులను సక్రమంగా నిర్వర్తించకుండా నిబంధనలకు విరుద్ధంగా తను ఏం చేసిన నడుస్తుందనే దీమాలో కమీషనర్ మా కమ్యునిటికే చెందినవాడు అనే బరోసాతో తన స్వంత వార్డు అయిన 7వ వార్డులో 7 ఓట్లను తమ కుటుంబసభ్యుల పేర్ల మీద సీరియల్ నెంబర్లు వేరుగా, ఐడి నంబర్లు వేరుతో ఓటర్ లిస్టులో అక్రమంగా నమోదు చేయించారు. దీనికి పూర్తి బాద్యత మున్సిపల్ కమీషనర్ పర్యవేక్షణ లేక నిరక్ష ్య దోరణి వలన జరిగ్నిదని ఆయన ఆరోపించారు.ఆమె భర్త పేరు మీద, కొడుకు పేరు మీద సీరియల్ నెంబర్లలో తన పేరు మీద ఆక్రమంగా ఓట్లు నమోదు చేసుకున్న విషయంపై సమగ్ర విచారణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా పనిచేసిన వారికి పూర్తి సహాయ సహకారాలు అందించి తన కమ్యునిటికి చెందిన వ్యక్తి కాబట్టి కాపాడే ప్రయత్నం చేస్తున్న మున్సిపల్ కమీషనర్ పైన సంబందిత భాద్యులపైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.



# సింగరేణి బకాయిలపై ఏఐటియుసి గర్జన

## 50 వేల కోట్లను వెంటనే చెల్లించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థపై పేరుకుపోయిన బకాయిల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఏఐటియుసి నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రూ.50 వేల కోట్లకు పైగా ఉన్న బకాయిలను విడుదల చేయాలని, కొత్త గనులను తక్షణమే కేటాయించాలని గట్టిగా డిమాండ్ చేశారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను ఆధ్వర్యంలో మంగళవారం ఆర్జీ1 ఏరియా గనులు, విభాగాలు, ఓసిపి5 వద్ద ధర్నాలు నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... సింగరేణికి రావాల్సి న బకాయిలను వెంటనే చెల్లించకపోవడం వల్ల సంస్థ ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏసిబి విచారణ పేరుతో నిలిపివేసిన మెడికల్ బోర్డును తక్షణమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను కూడా ప్రస్తావిస్తూ సొంత ఇంటి పథకం అమలు, పెర్క్స్‌పై ఇన్‌కమ్ టాక్స్ భారం యాజమాన్యం భరించాలి, విజిలెన్స్ కేసుల్లో చిక్కుకున్న కార్మికుల ఆధారితులకు ఉద్యోగాలు ఇవ్వాలి, డిస్మిస్ అయిన కార్మికులకు మరో అవకాశం కల్పించాలని కోరారు. సింగరేణిలో రాజకీయ జోక్యం అధికమైందని ఆరోపిస్తూ, దాన్ని తక్షణమే అరికట్టాలని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 18 నుంచి 30 వరకు 'సేవ్ సింగరేణి' పేరుతో గోలేటి నుంచి కొత్తగూడెం వరకు పోరు జాత నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో ఈ నెల 22న గోదావరిఖనిలో భారీ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గోదావరి బ్రిడ్జి నుంచి చౌరస్తా వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి, కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే ఏప్రిల్‌లో సమ్మెకు దిగుతామని స్పష్టం చేశారు. ఈ పోరాట కార్యక్రమాల్లో కార్మికులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఫిట్ కార్యదర్శులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్‌సీఓఏ క్లబ్‌లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

గోదావరిఖని ,ప్రభాతవార్త:

సింగరేణి సేవా సమితి ఆర్జీ1 ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నారు. హైదరాబాద్‌కు చెందిన మాత రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన ఆయుర్వేద నిపుణుడు డా. విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఈ శిబిరం ఈ నెల 19న (గురువారం) ఆర్‌సీఓఏ క్లబ్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుంది. ఈ శిబిరంలో చర్మవ్యాధులు, మోకాళ్ల నొప్పులు, గుండె దడ, రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, మలబద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, మహిళలకు సంబంధించిన సమస్యలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. మందులు మాత్రం స్వల్ప ధరకు అందజేస్తారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. వివరాలకు 9849574706 నంబరును సంప్రదించవచ్చు.

## ఎరువుల బుకింగ్ యాప్, డ్రోన్ వాడకంపై అవగాహ న

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట రైతువేదిక లో రైతునేస్తం 86 వ ఎపిసోడ్ లో భాగంగా ఎరువుల బుకింగ్ యాప్, డ్రోన్ వాడకంపై అవగాహన, జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం రైతులకు భూసార పరీక్ష పత్రాలు పంపిణీ, సేంద్రియ వ్యవసాయానికి సంబంధించిన కిట్టును పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి టి. ప్రత్యూష, తేలుకుంట గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి, ఏఈఓ కీరణ్మయి, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతి సామరస్యాలతో పండుగలు జరుపుకోవాలి

## పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా



పెద్దపల్లి, ప్రభాతవార్త:

శాంతి సామరస్యాలతో పండుగలు జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ (సిపి) అంబర్ కిశోర్ ఝా విజ్ఞప్తి చేశారు. రంజాన్ మాసంలోని జగ్నెకి రాత్ సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని వివిధ మసీదులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రార్థనలకు వచ్చిన ముస్లిం సోదరులతో మాట్లాడి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు ప్రశాంతంగా, భద్రంగా నమాజ్ నిర్వహించుకునేలా పోలీస్ శాఖ చేపట్టిన ప్రత్యేక భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ అధికారులతో కలిసి పట్టణంలో పెట్రోలింగ్ నిర్వహించారు. మసీదుల పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు ఉండాలని, రాత్రి సమయాల్లో గస్తీ ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్.ఐలు లక్ష్మణ్ రావు, నరేష్ పాల్గొన్నారు.

## జీతాలు లేవు.. కార్మికుల ఇబ్బందులు తీవ్రం

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ఉగాది, రంజాన్ పండుగల సమయానికీ కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు మండిపడ్డారు. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న కార్మికులు నెలల తరబడి జీతాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె పేర్కొన్నారు. మున్సిపాలిటీల్లో కార్మికుల జీతభత్యాల కోసం స్టాంప్ డ్యూటీ నిధులను డిపాజిట్‌గా ఉంచాలని ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, స్థానిక అధికారులు వాటిని పట్టించుకోలేదని ఆరోపించారు. అత్యవసర పరిస్థితుల్లో కనీసం ఆరు నెలల జీతాలకు సరిపడా నిధులు నిల్వ ఉంచాల్సి ఉండగా, వాటిని అభివృద్ధి పనుల పేరుతో వినియోగించారని తెలిపారు. దీంతో కార్పొరేషన్‌లోని కొన్ని విభాగాల్లో పనిచేస్తున్న సుమారు 550 మంది కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వని పరిస్థితి నెలకొన్నదని వెల్లడించారు. జీతాలు రాకపోవడంతో కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు పడుతుండగా, రుణాలపై తీసుకున్న చెక్కులు బౌన్స్ అవుతూ మరింత భారంగా మారుతున్నాయని చెప్పారు. జీతాల సమస్యపై ఫిర్యాదు చేస్తే ఉద్యోగాల నుంచి తొలగిస్తామనే బెదిరింపులు ఉన్నాయని కూడా ఆమె ఆరోపించారు. కొంతమంది అధికారులు, నాయకులు కలిసి టెండర్ల పేరుతో అవినీతి చేస్తున్నారని, దీనిపై విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని పెండింగ్ జీతాలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నగునూరి సుమలత రాజు డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో బ. ా గ ం గా గ్రామంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు కార్యక్రమం జరిగింది. లబ్ధిదారులతో కలిసి ముగ్గు పోసిన అధికారులుమెండే మల్లేశ్వరి-లక్ష్మణ్, గుర్రాల రమ్య-సది, ఉప్పులేటి స్వరూప-పర్వతాలు ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి తిరుపతి, మండల పంచాయతీ అధికారి వేణు పాల్గొన్నారు. అభివృద్ధి పనులు వేగంగా... ఈ సందర్భంగా సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో పేదలకు ఇళ్ల నిర్మాణం, గ్రామ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ విభాగం అధికారి సంజయ్, గ్రామ కార్యదర్శి కె. రమేష్, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పెద్దపల్లి వార్త



## రైతు భరోసా కోసం ఏఈవోను సంప్రదించాలి.

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఏసంగి రైతు భరోసా కొరకు కొత్తగా 28 ఫిబ్రవరి 2026 లోపు పట్టా పాస్ పుస్తకం వచ్చిన రైతులు అలాగే ఇంతకుముందు రైతు భరోసా నిధులు జమ అవుతున్న రైతులకు ఏమైనా బ్యాంకు అకౌంట్ మార్పు కొరకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని మండలం వ్యవసాయ అధికారి డి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు

## మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదు

ఎద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదని రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు హెచ్చరించారు. రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 4 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరిచినట్లు తెలిపారు. వీరిలో ముగ్గురికి 6000 రూపాయల జరిమానా విధించగా, రెండోసారి పట్టుబడిన ఒక వ్యక్తికి 03 రోజుల జైలు శిక్ష విధించినట్లు వెల్లడించారు. శిక్ష పడిన వ్యక్తిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు. వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

## వందేమాతర గీతాన్ని అవమానించిన వారి సభ్యత్వాలను రద్దు చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



వందేమాతర గీతాన్ని అవమానించిన వారి సభ్యత్వాలను రద్దు చేయాలని బిజెపి నాయకుడు బెజ్జంకి దిలీప్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో జాతీయ గీతం వందేమాతరం ఆలపించకముందే ఎంఐఎం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బయటకు వెళ్ళిపోవడం దేశభక్తిని కించపరచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరం విధిగా ఆలపించాలని ఆదేశించినప్పటికీ, ఎంఐఎం నాయకులు దానిని బహిష్కరించడం వారి దేశ ధిక్కార ధోరణికి నిదర్శనమని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రజాకార్ల రాజ్యం నడుస్తోందని, హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయని ఆరోపించారు. వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు జరుపుకుంటున్న వేళ ఇటువంటి చర్యలు సరికావని, ఎంఐఎం నాయకుల శాసనసభ, మండలి సభ్యత్వాలను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాసనగొట్టు విజయ్, భూతగడ్డ రాజకుమార్, మణిదీప్, రాకేష్, కలువల నాగరాజు, గుమ్మడి చందు, రాజకుమార్, భూతగడ్డ శివ, సిద్దు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

ఎద్దపల్లి, ప్రభాతవార్త:

బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) డిమాండ్ చేసింది. పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఏబీవీపీ నాయకులు మారం సందీప్, బండి రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 202627 ఆర్థిక సంవత్సరంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు ఏళ్లు గడుస్తున్నా పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. జూనియర్, డిగ్రీ కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది లేకపోవడంతో పేద విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో అసెంబ్లీని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్ కన్వీనర్ అజయ్, నగర ఉపాధ్యక్షుడు విగ్నేష్, నాయకులు అభి, నిఖిల్ పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

# విద్యా రంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**పెండింగ్ డిఎ బిల్లులను చెల్లించాలి**

**డిటిఎఫ్ నూతన కార్యవర్గం ఏర్పాటు**

**డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త,

విద్యా రంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి అన్నారు ఈ మేరకు మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం లో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయగా ఆయన పాల్గొని మాట్లాడారు. పెండింగ్లో ఉన్న డిఏ బకాయిలు విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్, జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించే దశగా డీఎస్సీ నిర్వహించాలని, అర్హత గల ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని





ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రామ్మోహన్ మాట్లాడుతూ, పదవీ విరమణ వయస్సు పెంపు విషయం పత్రికల్లో ప్రచారం కావడంతో ప్రభుత్వం పదవి విరమణ వయసు పెంపు విషయం విరమించుకోవాలని కోరారు. రాష్ట్ర పూర్వ ఆడిట్ కమిటీ కన్వీనర్ దామెర యేసు రెడ్డి మాట్లాడుతూ, సంఘ బలోపేతానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని, సంఘ నిర్మాణానికి అంకితభవంతో పనిచేయాలని అప్పుడే విద్యారంగ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. అనంతరం డిటిఎఫ్ నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా కనిగంటి రాజమోళి రాష్ట్ర కౌన్సిలర్ పాల్గొనగా, ఎన్నికల అధికారిగా రాష్ట్ర కౌన్సిలర్ జోనల్ కన్వీనర్ సముద్రాల అంజయ్య వ్యవహరించి నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుర్రం శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఉత్కం వేణుగోపాల్ ,ఉపాధ్యక్షులుగా ఒప్పుల కరుణాకర్, గట్టు జయ, కార్యదర్శులు గా సంకనభట్ల సురేందర్, జీ .వీరేశం, ఏ. హరి లీల, జిల్లా కౌన్సిలర్ గా వైద్యుల రాజిరెడ్డి, కనిగంటి రాజమోళి, సముద్రాల అంజయ్య, ఎండి షరీఫ్, శ్రీకాంత్, గౌడ వెంకటస్వామి, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా కొండ రవి, ఆడిట్ కమిటీ సభ్యులుగా రాజకుమార్, యశోద ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సముద్రాల అంజయ్య తెలిపారు.

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు

**22న కళ్యాణ మహోత్సవం 23న గుట్ట బండ్ల జాతర మహోత్సవం**

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్మాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం కళ్యాణ మహోత్సవానికి జాతర మహోత్సవానికి అంగరంగ వైభవంగా ముస్తాబయింది నిర్వాహకులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలను చేస్తున్నారు శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్టమీద వెలసి తన చరిత్ర ఇక్కడ ఉంది కోరిన కోరికల కొంగుబంగారంగా ఈ దేవాలయం నిలుస్తుంది ఈనెల 21న సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి గుట్టమీదికి వెళ్తారు ఈనెల 22న చైత్ర శుద్ధ చవితి ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్చారణతో నిర్వహిస్తారు అనంతరం వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ ఉంటుంది ఈనెల 23న సోమవారం రోజున సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి గుట్ట బండ్ల జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు చొప్పదండి మండలం తో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు ఈ జాతర మహోత్సవంలో భాగస్వాములు అవుతారు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఆలయ నిర్వాహకులు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా పలు చర్యలను చేపడుతున్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని భక్తులను ఆహ్వానిస్తున్నారు.

## రైతులకు అవగాహన సదస్సు

రామడుగు ప్రభాతవార్త :

జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లో భాగంగా మంగళవారం రామడుగు రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని సేంద్రియ సాగు గురించి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయ కిట్లను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి డివిజన్ ఏడిఏ ప్రియదర్శిని రామడుగు మండల వ్యవసాయ అధికారి త్రివేదిక రామడుగు సర్పంచ్ మోయిస్ దతోజుపేట సర్పంచ్ గంట్ల అంజలి రవీందర్ రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు



## కోరుట్లలో ఎంపీడివో కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా పరిషత్ సీఈవో

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పరిషత్ సీఈవో గౌతం రెడ్డి ఆకస్మికంగా కోరుట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయ పనితీరును పరిశీలించి, వివిధ విభాగాల పనులపై సమీక్ష నిర్వహించారు.కార్యాలయ ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా, కార్యాలయంలో ఎటువంటి ఫైళ్లు పెండింగ్‌లో ఉండకుండా చూసుకోవాలని, ప్రజలకు త్వరితగతిన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు .ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సీఈవో గౌతం రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎంపీడీవో రామకృష్ణ,కార్యాలయ పర్యవేక్షకులు కోట చక్రధర్, ఏఈ సుచరిత్, ఎంపీఓ రాజశేఖర్, ఏపీవో మమత,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జీతం పెరిగినా హోదా పెరుగదు

**సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సంపన్న శ్రేణి వర్తించదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, రిటైర్డ్ తహసీల్దార్ హరి అశోక్ కుమార్ వివరించారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ కేంద్రం లో ఉద్యోగాల్లో సంపన్న శ్రేణి రిజర్వేషన్ల వర్తింపు పై జీతం పెరిగినా హోదా పెరుగదని, ఆదాయం ఒక్కటే సంపన్న శ్రేణికి కొలమానం కాదని సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో నాన్ క్రీమిలేయర్ సర్టిఫికెట్ల జారీ సంపన్న శ్రేణి పై అవగాహన సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ సర్ క్యులర్ నెంబర్. ఈ /, 424/2014 తేదీ. 28072014ద్వారా ఇచ్చిన వివరణ ఉత్తర్వుల ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం లో పని చేస్తున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు క్రీమిలేయర్ వర్తించదని, అదే విధంగా గ్రూప్ 3,గ్రూప్ 4 స్థాయిలో మొదట ఉద్యోగం పొంది పదోన్నతి ద్వారా వార్షిక ఆదాయం రూ. 8లక్షలు దాటినా వారు క్రీమిలేయర్ కింద కు రారని, వారి పిల్లలు ఓ బీసీ లుగా పరిగణ్నిప బడుతారని, గ్రూప్ 1 స్థాయి, గ్రూప్ 2 స్థాయి ఉద్యోగాల్లో నియామకం అయిన వారి పిల్లలు మాత్రమే సంపన్న శ్రేణి గా పరిగణలోకి వస్తారని, వివరణలతో సహా వివరించారు.ఈ కార్యక్రమం లో రిటైర్డ్ తహసీల్దార్ పి. హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథమ్, రిటైర్డ్ జిల్లా కో ఆపరేటివ్ అధికారి బొల్లం విజయ్,రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పి. అశోక్ రావు,వివిధ సంఘాల ప్రతినిధులు మానాల కిషన్, సింగం గంగాధర్, పుప్పాల నర్సింగారావు,ఎం. డి. యా కూబ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి పిల్లలకు జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని అంగన్ వాడి కేంద్రంలోని పిల్లలకు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ మేరకు గ్రామ సర్పంచ్ మడిపల్లి సంజీవ్ ఆధ్వర్యంలో అంగన్వాడి 1 అంగన్వాడి 2 కేంద్రాలలో విద్యార్థులకు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కేకు కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మడిపల్లి సంజీవ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని, అంగన్ వాడిలలోని పిల్లల జన్మదిన వేడుకలను తానే స్వయంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు పిల్లలందరూ సుఖసంతోషాలతో ఉండాలని విద్యారంగంలో రాణించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మునిగాల నరేష్ అంగన్ వాడి ఉపాధ్యాయులు సంధ్య, కమల పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

## వంద రామకోటి పుస్తకాలను అందజేసిన చీకట్ల లచ్చయ్య

చొప్పదండి ప్రభాతవార్త:



రామకోటి రాసేందుకు భక్తుల నుండి విశేష స్పందన లభిస్తుందని హనుమాన్ భజన మండలి సభ్యులు ప్రముఖ గాయకుడు చీకట లచ్చయ్య అన్నారు ఈ మేరకు మంచిర్యాల జిల్లాకు చెందిన అట్కపురి రాజలింగం కు 100 రామకోటి పుస్తకాలను పట్టణంలోని భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో అందజేశారు భక్తులు ఆ 100 పుస్తకాలను రాసిన తర్వాత మళ్లీ అందజేస్తారని పేర్కొన్నారు రోజురోజుకు భక్తుల నుండి స్పందన లభిస్తుందని అన్నారు అవసరమైన భక్తులు సంప్రదించి రామకోటి పుస్తకాలను తీసుకోవాలని సూచించారు

## రుక్మాపూర్ లో ఘనంగా ఎల్లమ్మ బోనాలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు మహిళలు సాంప్రదాయబద్ధంగా ఎల్లమ్మ బోనాలను పూజించి బొట్లతో అలంకరించి వేపరిల్లలతో చుట్టూ చుట్టూ ఆడపడుచులు బోనాలను నెత్తిన ఎత్తుకొని ఊరేగింపుగా ఎల్లమ్మ దేవాలయం వరకు వెళ్లి బోనాలను సమర్పించుకున్నారు ఈ సందర్భంగా పలువురు కుల పెద్దలు పాల్గొన్నారు

## తాసిల్దార్ కి వినతిపత్రం అదజేత

వేములవాడ రూరల్ ప్రభాతవార్త :

వేములవాడ రూరల్ మండలం లోని పలు అభివృది పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్నట్టుగానే తయారయింది .మూల వాగులో యదేచ్ఛగా జెసిబి లతో ఇసుకను తరలిస్తూ ఉంటే భూగర్భ జలాలు అడుగంటి బావులుఎండిపోతున్నాయని సమయానికి నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని తక్షణమే ఇసుక తీయడాన్ని నిలిపివేయాలని అదేవిధంగా మూల వాగులో ఏలాంటి ప్రణాళిక లేకుండా నిర్మించిన చెక్ డ్యాముల వల్ల గతంలో జరిగిన నష్టం మనందరికీ తెలిసిందే. అనాలోచితంగా కట్టిన కాంట్రాక్టర్ పై అధికారులపై తక్షణమే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారుఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు 66 అబద్ధాలు చెబుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను తమ మోసాలతో ఆగమాగం చేస్తుందన్నారు రైతుకు రాని భరోసా కలగానే మిగిలిన తులం బంగారం నిరుద్యోగులకు ఇస్తానన్న జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి వృద్ధులకు వితంతువులకు పింఛన్లు వంటి హామీలలో ఏ ఒక్కటి కూడా నెరవేర్చ లేదన్నారు. ఇచ్చిన అరాకోర ఇండ్లను కేవలం తమ కార్యకర్తలకి ఇచ్చి నిరుపేదలను ఆగమాగం చేస్తున్నారని. ఇకనైనా ఇచ్చిన హామీలను పక్షపాతం లేకుండా నిరుపేదల అందరికీ సమానంగా అందాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హనుమాజీపేట సర్పంచ్ జంకే మధు ఎదురుగట్ల సర్పంచ్ సంధ్య తిరుపతి నమిలిగుండపల్లీ ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు తోట శేఖర్ తుం రమేష్ నేదురి లక్ష్మణ్ పెద్దపల్లి మనోజ్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం మండల ప్రధాన కార్యదర్శిలు వనపర్తి పరశురాములు ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్యా కార్యదర్శిలు గుమ్మడి శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు లక్కం తిరుపతి పంచేరుపుల మహేష్ అది జలంధర్ నాయకులు సామోజీ గౌతమ్ చింతకుంట గౌతమ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త :



సమాఖ్య భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం అధికారులను ఆదేశించారు.మండలంలోని ముస్కానిపేట గ్రామంలోగ్రామ సమాఖ్య భవన నిర్మాణ పనులను పరిశీలించారు.భవన నిర్మాణ పనుల ప్రారంభం గూర్చి ఆరా తీశారు.కావలసిన కార్మికులు,సామగ్రి సిద్ధం చేసుకోవాలని, భవన నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని సూచించారు.మండలంలో మంజూరు అయిన అంగన్వాడీ కేంద్రాల నిర్మాణ పనులు పూర్తి చేయాలని,అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు.మరుగుదొడ్ల నిర్మాణాలు సైతం నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలోతహసీల్దార్ ఫరూఖ్,ఎంపీడీఓ శశికళ తదితరులు ఉన్నారు.

## అనంతగిరిలో సీ సీ కెమెరాలు ప్రారంభించిన డి ఎస్ పి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని అనంతగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన 17 సీసీటీవీ కెమెరాలను సిరిసిల్ల డి ఎస్ పి నాగేంద్రచారి మంగళవారం ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామ భద్రత కోసం సీసీటీవీ కెమెరాలు ఎంతో ఉపయె ాగమన్నారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలు జరు గకుండా,యువత చెడు వ్యాసనాలకు గురి కాకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ అశోక్,విపివో హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ మరియు వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## మద్య నిషేధంపై గ్రామస్తుల తీర్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని కందికట్కూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ విజయమ్మ అధ్యక్షతన పాలక మండలి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు.ఇట్టి గ్రామసభలో పాలక మండలి గ్రామ ప్రజలు కలిసి గ్రామ అభివృద్ధి కొరకు పలు అంశాలపై చర్చించి తీర్మానం చేశారు.గ్రామంలో బెల్ట్ షాపులు నడుపరాదని,అలాగే గుట్కాకి సంబంధించిన వాటిని కూడా అమ్మరాదని తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు రావు,ఉప సర్పంచ్ అజయ్,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ముస్కానిపేట, వల్లంపట్ల,రామాజీపేట, అనంతారం గ్రామాల రైతులతో మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయ సంబంధిత కిట్ మరియు నేల సారం నిర్ధారిత కార్డ్ లు అందించడం జరిగిందన్నారు.సమావేశములోముస్కాని పేట గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి,ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు,అనంతారం సర్పంచ్ వొల్లల రజిత వెంకటేష్,మండల వ్యవసాయ అధికారి సందీప్,వ్యవసాయ విస్తరణ అధికారులు గంగ, రవళి, జ్యోతి,అర్చన,అభిషేక్, సేంద్రీయ వ్యవసాయ కృషి సి ఆర్ పి లు పాల్గొన్నారు.

## నిరక్ష్యాన్లికి పరాకాష్ట..

**మోత్కూరు మార్చి 17 ప్రభాతవార్త:**

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడి బజార్‌లో ఉన్న అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంక్ నిర్వహణ అధికారుల నిరక్ష్యాన్లికి పరాకాష్టగా నిలుస్తోంది. కనీసం ట్యాంకుపై మూతలు కూడా లేకపోవడంతో, ఆ నీరు కాస్తా కలుషితమవుతుంది. చెత్తా చెదారంతో అక్కడి పరిసరాల పరిస్థితిని దారుణంగా మార్చాయి.ఈ ట్యాంకు రక్షణ వలయం కూడా లేకపోవడంతో చిన్నారులకు ప్రాణాపాయ పరిస్థితులు కూడా నెలకొని ఉన్నాయి. క్యాప్ విరిగిపోయి తుప్పు పట్టి సంవత్సరాలు అయినా సరి చేశారన్న దాఖలాలు కనిపించడం లేదు. చుట్టుపక్కల ఉన్న చెట్ల ఆకులు, కాయలు నేరుగా ట్యాంకులో పడి నీరు కుళ్లిపోతోంది. మరోవైపు గత రెండు మూడు నెలలుగా ఈ ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల కారణంగా వెలువడుతున్న విపరీతమైన దుమ్ము, ధూళి, సిమెంట్ పొడి నేరుగా ట్యాంకులోని నీటిలో కలుస్తున్నాయి. గత కొన్ని నెలలుగా అలాంటి నీటిని సప్లై చేశారా ప్రజల ఆరోగ్యాలు అంటే పట్టింపు లేదా అని, మున్సిపాలిటీ ప్రశ్నిస్తున్నారు. ఈ అండర్ గ్రౌండ్ ట్యాంక్ నుండి అంగడి బజార్ మొత్తానికి నీటి సరఫరా కొనసాగుతుంది. కానీ రోజూ నీటి సరఫరా కోసం వచ్చే సిబ్బంది కళ్లముందే ఈ దారుణం జరుగుతున్నా, కనీసం మూత ఏర్పాటు చేయాలన్న ఇంగిత జ్ఞానం కూడా ప్రదర్శించకపోవడం గమనార్హం. ప్రతిరోజూ మోటారు ఆన్ చేసేందుకు ట్యాంక్ వద్దకు వెళ్లే సిబ్బందికి ఆ కలుషితం కనిపిస్తున్నా, పై అధికారులకు నివేదించడంలో గానీ, ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో గానీ పూర్తిగా విఫలమయ్యారు. మున్సిపల్ అధికారుల ఈ ఉదాసీన వైఖరి వల్ల పట్టణ ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం పొంచి ఉంది. 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా ప్రచారాలు నిర్వహిస్తున్న అధికారయంత్రాంగం, ప్రజల ఆరోగ్య పరిరక్షణలోనూ విఫలమైందని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సత్వరమే మున్సిపాలిటీ లో ఉన్న ట్యాంకులను శుభ్రం చేయించి, పటిష్టమైన మూతలను ఏర్పాటు చేసి, నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మూతను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# వేములవాడ వార్త



## పకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలి

**చందుర్తి ప్రభాతవార్త :**



రైతులు పకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని వ్యవసాయ అధికారి దుర్గారాజు అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయం పైన అవగాహన, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని తిమ్మాపూర్ గ్రామంలో ఎంపిక చేసిన 125 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయం పైన దృష్టి సారించాలని రసాయనాలను తగ్గించి సహజంగా ఉపయోగించే జీవామృతం, బీజామృతం, ఆవు పేడ, ఆవు మూత్రం వంటి సహజ ఎరువులను వాడుకోవాలని సూచించారు. రైతులకు భూసార పరీక్షల కార్డులు,ప్రకృతి వ్యవసాయం సమాచార కిట్స్ , క్యాలెండర్ వాటిని అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్, బిఆర్ సి ఆదర్శ్, కృషి సఖీలు అనూష, గంగాజల, రైతులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చందుర్తి ప్రభాతవార్త**



సోషల్ మీడియాలో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం ఏ ఎస్సై ప్రమీల అన్నారు.చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సూచనల మేరకు జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు, మహిళలు పని చేసే ప్రదేశాలను సందర్శిస్తూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో చట్టం, షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని,నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దన్నారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్‌తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, కట్కూరి ముఖేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చేన్నమనేని వికాసరావుకు సన్మానం

చందుర్తి ప్రభాతవార్త



బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియామకమైన డాక్టర్ చెన్నమనేని వికాసరావు ను చందుర్తి మండల బిజెపి పార్టీ నాయకులు మంగళవారం గజమాలతో ఘనంగా సన్మానించారు, వికాసరావు వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తుండగా సేవలను గుర్తించిన బిజెపి అధిష్టానం వికాసరావుకు రాష్ట్ర అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించింది, ఈ సందర్భంగా వికాసరావును పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సిరికొండ శ్రీనివాస్, మార్త సత్తయ్య, మండలాధ్యక్షులు మొకిలే విజేందర్ నాయకులు చిర్రం తిరుపతి, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి తదితరులు సన్మానించారు.

## ఐరిష్ ఫోటో యాప్ ను రద్దు చేయాలి



మంథని రూరల్ ప్రభాతవార్త ;

ఉపాధి హామీ కూలీలకు ఐరిష్ ఫోటో యాప్ విధానాన్ని అమలు చేయడంతో అనేక ఇబ్బందులు జరుగుతున్నాయని దీనిని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్ చేశారు . మంగళవారం మంథని మండలం లక్కేపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సందర్శించి కూలీలతో మాట్లాడారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి జిరాంజి పథకాన్ని ముందుకు తీసుకు వచ్చిందని అన్నారు. ఐరిష్ ఫోటో యాప్ విధానాన్ని అమలు చేయడం ఈ పథకం అమలులో ఒక భాగం అని అన్నారు ఈ విధానం వలన కూలీలు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉందని అన్నారు సర్వర్ డౌన్ నెట్ పనిచేయకపోవడం సిగ్నల్స్ అందకపోవడం తదితర సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల ఫోటోలు యాప్ లో అప్లోడ్ కావడంలేదని అన్నారు . రెండుసార్లు ఫోటోలు తీయడం ఫోటోకి ఫోటోకి మధ్యలో నాలుగు గంటల సమయం పెట్టడం వల్ల కూలీలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కొలతలు ఎక్కువగా పెట్టడం వల్ల కూలీలు పనిచేయని పరిస్థితి ఉందని అన్నారు. ఉపాధి హామీ పనులు ప్రారంభం అయినప్పటి నుండి ఇప్పటివరకు బిల్లులు చెల్లించలేదని అన్నారు. సీనియర్ మెట్లుగా పనిచేస్తున్న వారికి గత సంవత్సరం కాలంగా బిల్లులు అందటం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర బిజెపి ప్రభుత్వం స్పందించి ఐరిస్ ఫోటో యాప్ విధానాన్ని రద్దుచేసి ఉపాధి హామీ పథకాలలో అమలవుతున్న విషమ షరతులను తొలగించి బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



మంథని రూరల్ ప్రభాతవార్త :

గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ)లో విధులు నిర్వహిస్తున్న ఆశ వర్కర్లు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మెడికల్ ఆఫీసర్ సిహెచ్. మాధురికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ తమకు ప్రతినెల రూ.18,000 ఫిక్స్డ్ వేతనం నిర్ణయించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జనవరి, ఫిబ్రవరి నెలల పారితోషకాలు వెంటనే చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.1,500 ప్రోత్సాహకాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే ఆరు నెలల పీఆర్సీ, ఏరియర్స్‌ను వెంటనే విడుదల చేయాలని, ఎన్‌హెచ్‌ఎం కింద సరిపడా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించడం, ఆరోగ్య భీమా సదుపాయం అందించడం వంటి అంశాలను కూడా వారు ప్రస్తావించారు. ఇందిరమ్మ ఇండ్లను ఆశ కార్యకర్తలకు కేటాయించాలని, ప్రతి ఆశ వర్కర్‌కు నెలకు రూ.10,000 పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మంగళవారం నుండి విధులను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి, కే.స్వరూప,రజిత, మల్లీశ్వరి,రాజమణి,ఆర్ల స్వరూపరాణి,రూప, సుమలత,సునీత,రాధా, రాజేశ్వరి,రమ,పుష్ప, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బోర్వెల్ మంజూరు పట్ల కృతజ్ఞతలు

మంథని ప్రభాతవార్త ;

11వ వార్డు లో గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి కి అడిగిన వెంటనే బోర్ వెల్ మంజూరు చేసిన మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ కు గాంధీ చౌక్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కొమురోజు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాంకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. గాంధీ చౌక్ గణేష్ ఉత్సవ సమితి వద్ద వినాయక నవరాత్రుల సందర్భంగా మంచి నీటికి ఇబ్బంది ఎదురవుతున్న నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ దృష్టికి ఉత్సవ కమిటీ తీసుకువెళ్లిన వెంటనే మంజూరు చేశారని వారు తెలిపారు. ఈ బోర్వెల్ ను మరోవారం రోజుల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## రైతులకు ఫామింగ్ కిట్స్ పంపిణీ



మంథని రూరల్ ప్రభాతవార్త ;

రైతులకు న్యాచురల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్ పథకంలో భాగంగా మంగళవారం మండలంలోని పలు గ్రామాల రైతులకు న్యాచురల్ ఫామింగ్ కిట్స్, సాయిల్ హెల్త్ కార్డు లు వ్యవసాయ అధికారులు పంపిణీ చేశారు. నాచురల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్ పథకంలో భాగంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నాచురల్ ఫామింగ్ చేస్తున్న రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్స్ నాచురల్ ఫామింగ్ కిట్స్ ని రైతులకు హైదరాబాదులో పంపిణీ చేశారు. దీనిలో భాగంగా మంథని మండలం సూర్య పల్లి రైతు వేదికలో సూరయ్యపల్లి, లక్కేపూర్, కాకర్లపల్లి గ్రామాలకు చెందిన రైతులకు మంథని సహాయ వ్యవసాయ సంచాలకులు అంజని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేచురల్ ఫామింగ్ అవలంబిస్తున్న రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్స్,కిట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మంథని మండల వ్యవసాయ అధికారి డాక్టర్ దాసరి నవ్య , మండల వ్యవసాయ విస్తరణ అధికారులు మండల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అసెంబ్లీలో జంట హత్యల ప్రస్తావన

## కెటిఆర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త ;



రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా మరోసారి మంథని ప్రాంతంలో జరిగిన వామన్ రావు దంపతుల జంట హత్యల అంశం తెరపైకి వచ్చింది. అసెంబ్లీలో పలు అంశాలపై చర్చ వాడి వేడిగా జరుగుతున్న సమయంలో కేటీఆర్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర మంత్రులు తమ నియోజకవర్గాల్లో పోలీసులను అడ్డుపెట్టుకొని ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని మాట్లాడగా దానికి స్పందించిన శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులు పట్టపగలు భార్యాభర్తలు అయినా న్యాయవాదులు వామనరావు నాగమణి దంపతులను దారుణంగా రోడ్డుపైన నరికి చంపిన విషయం తెలియదా అని ఆయన ప్రశ్నించారు. హత్య చేసింది , చేయించింది టిఆర్ఎస్ నాయకులు కాదా అన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ నాయకులు పోలీసులను ఎస్ఐ, సీఐ, ఎసిపి సీపీలను ఏదో ఏకవచనంతో సంబోధిస్తూ ఇష్టానుసారం మాట్లాడడం సంస్కారమా అని అన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని పరిపాలన చేసే పరిస్థితి మాది కాదని అది టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని గట్టిగా జవాబు చెప్పారు.

## అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం

## మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్



మంథని ప్రభాతవార్త ;

మంథని మున్సిపల్ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించే విధంగా తాము కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బోయిని పేట, దుబ్బగూడెం, గొల్ల గూడెం లలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా ఈ వార్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమము లో ముండ్ల పొదలు తొలగించి మురికి కాలువలు, రోడ్లను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు జంబోజు సమ్మయ్య, పోలు శివ, గుండా రాజు, నక్క నాగేంద్ర, అట్టెం రాజు, సబ్బని సమ్మయ్య, నడిపి రాజు తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మంథని వార్త



## రైతు భరోసా దరఖాస్తుకు ఈనెల 25 చివరి తేదీ

### ముత్తారం మండల వ్యవసాయ అధికారి (ఏఓ) జె.అనూష

ముత్తారం, ప్రభాతవార్త:



రైతు భరోసా దరఖాస్తుకు ఈనెల 25 చివరి తేదీ అని ముత్తారం మండల వ్యవసాయ అధికారి (ఏఓ) జె.అనూష తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం (యాసంగి 202526) కింద కొత్త దరఖాస్తులు, బ్యాంక్ వివరాల అప్‌డేట్ కోసం అవకాశం కల్పించిందని వెల్లడించారు. 28 ఫిబ్రవరి 2026 వరకు కొత్త పట్టాదారు పాస్ బుక్ వచ్చిన రైతులు, ఇప్పటి వరకు ఈ పథకం పొందని అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు తమ దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్ బుక్ కాపీ, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ మొదటి పేజీ లేదా క్యాన్సిల్డ్ చెక్, మొబైల్ నంబర్ జత చేయాలని పేర్కొన్నారు. మండలంలోని రైతు వేదికల్లో అందుబాటులో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారుల (ఏఈఓ) వద్ద ఈ నెల 25 లోపు వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రయోజనం పొందాలని వివరించారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండల మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్ రావు సోదరి చెన్నమనేని జయశ్రీ ఇటీవల పరమపదించగా, హన్మకొండలో మంగళవారం ఆమె నివాసానికి వెళ్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం పరామర్శించారు. జయశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) డైరెక్టర్ బుచ్చంరావు, ముత్తారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, మైదంబండ గ్రామ సర్పంచ్ బియ్యాని శివకుమార్, కాంగ్రెస్ ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్ పాల్గొన్నారు.

## సహజ వ్యవసాయంతో భూసారాన్ని పెంచుకోవాలి



ముత్తారం, ప్రభాతవార్త:

సహజ వ్యవసాయంతో భూసారాన్ని పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) జె. అనూష, మైదంబండ సర్పంచ్ బి. శివకుమార్ సూచించారు. ముత్తారం మండలం మైదంబండ రైతు వేదికలో నేచురల్ ఫార్మింగ్, జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్.ఎం.ఎన్.ఎఫ్)పై రైతులకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మైదంబండ క్లస్టర్‌కు చెందిన మచ్చుపేట గ్రామం నుండి సుమారు 125 మంది రైతులు పాల్గొన్నారు. రైతులకు సహజ వ్యవసాయ విధానాల గురించి వివరిస్తూనే, సాయిల్ హెల్త్ కార్డులు, జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్.ఎం.ఎన్.ఎఫ్) కిట్లను పంపిణీ చేశారు. రసాయన ఎరువులు తగ్గించి సహజ పద్ధతుల వైపు మళ్లడం ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ) జి. హారిక, కె. సౌమ్య, మచ్చుపేట గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం




**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**
రాజీ మార్గమే రాజ మార్గమని, కోర్టు కేసుల్లో ఇరుపక్షాలు రాజీ చేసుకోవడం వల్ల సమయం, డబ్బు ఆదా అవుతాయని ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు పుష్పలత అన్నారు. మంగళవారం జిల్లా కోర్టు సముదాయంలో రాజన్న సిరిసిల్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ కేసులు పరస్పర అంగీకారంతో పరిష్కారమవడం ద్వారా ప్రజలు దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుంచి విముక్తి పొందుతారని తెలిపారు. బార్ అసోసియేషన్ సభ్యులు లోక్ అదాలత్‌లో మరిన్ని కేసులను పరిష్కారానికి పంపేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి సిరిసిల్ల ఇన్చార్జి కార్యదర్శి లక్ష్మణాచారి, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాస్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరం సందర్శన.



**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**
.తంగళ్ళపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉచిత ఆరోగ్య శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత,డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నాగేంద్ర బాబు లు సందర్శించారు.ఈ మేరకు వ్యాధిగ్రస్తుల వివరాలు,నేత్ర సంబంధిత,దంత సంబంధిత,పిల్లల వైద్య నిపుణులు,స్త్రీల వైద్య నిపుణులచే పరీక్షి ంచిన వ్యాధిగ్రస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వ్యాధిగ్రస్తులకు ఉచిత మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ నాగేంద్రబాబు,డాక్టర్ అనిత,డాక్టర్ రామకృష్ణ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్నేహ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్.

**.తంగళ్లపల్లి,ప్రభాతవార్త.**



.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈ హెల్త్ క్యాంప్ లో గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీ రాజం,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాలగం ప్రవీణ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,ఎంపీడీవో లక్ష్మీ నారాయణ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఉచిత మెగా హెల్త్ క్యాంపులో 20073 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి స్నేహ,వైద్య సిబ్బంది, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు..

## విద్యుత్ తీగల తొలగింపు తో ప్రమాదాల నివారణ ఎస్ఈ బొంకూరి సుదర్శనం

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**



విద్యుత్ ప్రమాదాల నివారణ కోసం మండలంలోని నందిపల్లి, అబ్బుపూర్ గ్రామాల్లో గృహాలపై ఉన్న విద్యుత్ తీగలను మంగళవారం తొలగించినట్లు ఎస్ఈ బొంకూరి సుదర్శనం తెలిపారు.విద్యుత్ శాఖ ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా గొల్లపల్లి సెక్షన్ పరిధిలోని నందిపల్లి, చిల్వకోడూరు సెక్షన్ పరిధిలోని అబ్బుపూర్ గ్రామాల్లో సుమారు ఆరు లక్షల రూపాయల వ్యయంతో గృహాలపై ఉన్న తీగలను తొలగించారు. అదేవిధంగా అబ్బుపూర్ గ్రామంలో విద్యుత్ నియంత్రికపై అధికంగా లోడ్ పడడంతో నాలుగు లక్షల రూపాయల వ్యయంతో నూతన 63 కెవిఏ విద్యుత్ నియంత్రికను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఈ సుదర్శనం మాట్లాడుతూ, ధర్మపురి నియోజకవర్గంలో విద్యుత్ ప్రమాదాల నివారణ కోసం గృహాలపై ఉన్న తీగలను తొలగించేందుకు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో రూ. 4.30 కోట్ల నిధులు మంజూరుకు కృషి చేశారన్నారు. ఈ చర్యల వల్ల గ్రామాల్లో విద్యుత్ ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా గృహాలపై ఉన్న విద్యుత్ తీగల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు వాటి తొలగింపుతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈ జగిత్యాల కె. గంగారాం, గొల్లపల్లి ఇన్‌చార్జ్ ఏడీఈ ఆర్. మహేందర్, ఏఈ రాకేష్ కుమార్, సబ్ ఇంజనీర్ మహేష్, సర్పంచ్‌లు ఇర్నాల విజయరాజేశ్వర్, చిట్యాల సౌందర్య, ఉపసర్పంచ్‌లు ఎక్కల్దేవి గంగన్న, చెవుల తిరుపతి, లైన్‌మెన్ రమేష్, ఏఎల్ఎం శ్రీకాంత్,విద్యుత్ సిబ్బంది వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## కుక్క కాటు రేబిస్ తో బాలుడు మృతి

**వెల్గటూర్ ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో ని కోటిలింగాల గ్రామంలో కుక్క కాటుతో రేబీస్ వ్యాధితో మృతి చెందాడు అప్పటిదాకా కళ్ళముందే ఆడుతూ పాడుతూ తిరిగిన చిన్నారి కుక్కకాటు గురవగా వెంటనే రెబిస్ నిరోధక టీకా వేయించారు అయినప్పటికీ 15 నెలలపాటు చికిత్స పొందుతూ చివరకు మని తేజ 8 అనే బాలుడు ప్రాణాలు కోల్పోవడం జరిగింది కోటిలింగాల గ్రామానికి చెందిన మంచి కట్ల శ్రీనివాస్ మాధవి దంపతులకు మనితేజ అనే కుమారుడితో పాటు మరో కుమార్తె ఉన్నారు బంధువుల వివాహం నిమిత్తం 15 నెలల క్రితం వారు స్వగ్రామమైన కోటిలింగాలకు వచ్చారు మర్సటి రోజు ఇంటి ముందు ఇతర చిన్నారులతో కలిసి ఆడుకుంటున్న మనితేజపై డిసెంబర్ 2024లో ఓ వీధి కుక్క అకస్మాత్తుగా దాడి చేసి గాయపరిచింది వెంటనే తల్లిదండ్రులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు కుక్కకాటు నివారణకు అవసరమైన యాంటీ రేబిస్ టీకా కూడా వేయించారు సంక్రాంతి సెలవుల సమయంలో బాలుడికి జ్వరం రావడం తో జగిత్యాల ఆసుపత్రికి తీసుకెళ్లారు అప్పటికే అతనికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడింది మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలించగా చికిత్స పొందుతూ బాలుడు రోజురోజుకు అచేతన స్థితిలోకి వెళ్లి శరీరం కదలకుండా మారింది సుమారు 15 నెలల పాటు బాలుడికి చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది వైద్యం కోసం సుమారు లక్షల్లో ఖర్చు చేసిన కన్న బిడ్డను కాపాడు లేకపోయారు చికిత్స పొందుతూనే బాలుడు మృతి చెందగా మృతదేహాన్ని స్వగ్రామమైన కోటిలింగాలకు తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది

## పాడి రైతుకు ఎక్స్ గ్రేషియా చెక్కు అందజేత

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**
.తంగళ్ళపల్లి మండలం చింతలఠాణ గ్రామానికి చెందిన భూపతి మల్లయ్య కు సంబంధించిన పాడి ఆవు నాలుగు నెలల క్రితం విద్యుత్ షాక్ తో మృతి చెందగా సెస్ సంస్థ ద్వారా 40 వేల రూపాయల ఎక్స్ గ్రేషియా చెక్కును సెస్ చైర్మన్ చిక్కాల రామారావు చేతుల మీదుగా పాడి రైతుకు మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏడిఈ గోపీనాథ్,ఏఈ మధుకర్, ఏఏవో దేవేందర్,బిఆర్ఎస్ నాయకులు జక్కుల శ్రీశైలం,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# ధర్మపురి వార్త

## పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛభారత్.



**ధర్మపురి ప్రభాతవార్త.**
రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్ లో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న చెత్తను శుభ్రం చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ గదులలోని చెత్త పేపర్లను,ఉపయోగం లేని వస్తువులను తొలగించి గదులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పబ్లిక్ స్థలాల్లో చెత్తను పడేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో చెట్ల వద్ద ఉన్న చెత్తను తొలగించారు అలాగే పోలీస్ స్టేషన్ లోని రూముల ను శుభ్రపరచి పనికిరాని వస్తువులు వస్తువులు చెత్తాచెదారం తొలగించారు.ఈ సందర్భంగా ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య పరిరక్షణకు తమ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా మహా లింగార్చన.

**ధర్మపురి,ప్రభాతవార్త.**
మాస శివరాత్రి పర్వదిన సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం అర్చకులు మహాలింగార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు, వేద పండితులు స్వామివారికి రుద్ర నమకం, చమకం,మన్య సూక్తం,లక్ష్మీ సూక్తంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాలింగార్చన అనంతరం హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.



# చెత్తను వేరు చేసి ఇవ్వడం ప్రజల బాధ్యత

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- వేములవాడలో 15 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల డిఆర్‌సిసి కేంద్రం ప్రారంభం**

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రజల సహకారంతోనే పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో తడి చెత్త, పొడి చెత్తను తప్పనిసరిగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం వేములవాడ మండలం తెట్టెకుంట శివారులోని పొడి వనరుల సేకరణ కేంద్రం (డిఆర్‌సిసి)లో ఏజెన్సీ ద్వారా నూతనంగా సమకూర్చిన యంత్రాలను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుంచి మున్సిపాలిటీలు, గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేందుకు ఈ కేంద్రంలో 15 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల బేలింగ్ మెషిన్, వెయిమెంట్ మెషిన్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇంటింటి నుంచి సేకరించిన పొడి చెత్తను ఇక్కడ ప్రాసెస్ చేస్తామని, తడి చెత్తతో కంపోస్ట్ తయారు చేస్తామని వెల్లడించారు. మున్సిపల్ వాహనాల్లో కూడా తడి, పొడి చెత్తను వేర్వేరు కంపార్ట్‌మెంట్లలో సేకరించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వార్డు సభ్యులు కొక్కుల బాలకృష్ణ, అన్నారం శ్రీనివాస్, తూం మధు, ఎల్ల శ్రీనివాస్, తోట రాజు, కాషా శ్రీనివాస్, మూడపల్లి నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మాధకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత

**డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:

మాధకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతని,సమిష్టి కృషితో డ్రగ్స్ రహిత కరీంనగర్ గా తీర్చిదిద్దుదామని కలెక్టర్ చిత్ర మిశ్రా అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో మాధకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. కాన్షియస్ నెస్ క్లబ్బులు చురుగ్గా పనిచేసే విధంగా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని పలు సంక్షేమ శాఖ అధికారులను కూడా డ్రగ్స్ నివారణ కార్యక్రమాల్లో,సమావేశాలు భాగస్వాములను తెలిపారు. యువత,విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రగతి ప్రణాళికలను డ్రగ్స్ నిర్మూలన ఒక ముఖ్యమైన అంశమని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలోని యాంటీ డ్రగ్ కమిటీలు చురుగ్గా పనిచేస్తున్నాయని తెలిపారు. వివిధ విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని అన్నారు. ప్రజా రవాణా ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్స్ నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిషేధిత ఇంజక్షన్లు, టాబ్లెట్లు వినియోగించినా, సరఫరా చేసిన బాధ్యులపై క్రిమినల్ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. జిల్లాలో గత రెండు నెలల్లో డ్రగ్ సంబంధిత కేసులు 3 నమోదు కాగా ఆరుగురిని అరెస్టు చేశారు. 578 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మ్మ, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, నెంబర్లు రాజేంద్రప్రసాద్, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు




## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి

**- కోడె మొక్కులు చెల్లించుకున్న మంత్రి**

**- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు**

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని మంత్రి, ధర్మపురి శాసన సభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి



చేరుకున్న మంత్రికి అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో వేద పండితులు మంత్రికి ఆశీర్వచనం అందజేయగా, ఆలయ ఏఈఓ జి.శ్రావణ్ కుమార్ స్వామివారి శేష వస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఎఎస్పీ చంద్రయ్య, వేములవాడ డీఎస్పీ శ్రీనివాస్, తహశీల్దార్ జయంత్, ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ, ఎడ్ల శివ సాయి, జూనియర్ అసిసెటంట్లు సింహాచారి, నరాల రాజు, ఆలయ ఉద్యోగులున్నారు.

## పన్ను వసూళ్లలోలక్ష్యాలను అధిగమించాలి

**అదనపు కలెక్టర్ బిఎస్ లత**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ అభివృద్ధిలో కీలకమైన మున్సిపల్ పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని,నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్ అధికారులను ఆదేశించారు.జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి సమక్షంలో పన్ను వసూళ్లపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి రాబోయే రోజుల్లో వసూళ్లను ముమ్మరం చేయాలన్నారు. ముఖ్యంగా 15వ ఆర్థిక సంఘం నిధులు పొందేందుకు అవసరమైన పన్ను వసూళ్ల లక్ష్యాన్ని తప్పనిసరిగా అధిగమించాలని స్పష్టం చేశారు.విధుల్లో నిరక్ష ్యంల్లి వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వార్డుల వారీగా సమీక్ష జరిపిన ఆయన,ఇంటి పన్నులతో పాటు షాప్ రూమ్ రెంట్లు,ఇతర బకాయిలను కూడా వసూలు చేయాలని సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి మాట్లాడుతూ 202526 ఆర్థిక సంవత్సరానికి గాను సుమారు 14 కోట్ల రూపాయ లప్రాపర్టీ టాక్స్ డిమాండ్ ఉండగా,ఇప్పటివరకు కేవలం6 కోట్లు మాత్రమే వసూలయ్యాయని తెలిపారు. ఇంకా 8 కోట్ల రూపాయల బకాయిలు వసూలు కావాల్సి ఉందని,అలాగే ఆర్థిక సంఘం నిధుల కోసం మరో 4 కోట్లు వసూలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.మున్సిపల్ కమిషనర్ హెచ్.ఎం.స్పంద నమాట్లాడుతూ పన్ను వసూళ్ల లక్ష్యాన్ని చేరుకోవడానికి వార్డుల వారీగా టార్గెట్లు ఇచ్చామని,డోర్ టు డోర్‌ఖి వసూళ్లు,ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు.రాబోయే 15 రోజుల్లో ప్రత్యేక చర్యల ద్వారా బకాయిలను వసూలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఇన్చార్జ్ ఆర్ఓ ప్రసాద్, ఆర్ఐ గంగాధర్, వార్డు అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## చెల్పూర్‌లో.. ముసుగులు ధరించి ఇనుపరాడ్లు చేతపట్టి హల్‌చల్ చేసిన ఆగంతుకులు..

### గ్రామంలో భయం.. భయం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లాతో పాటు పక్క జిల్లాలలో గత కొద్ది రోజులుగా గుర్తు తెలియని మహిళలు, పురుషులు గ్రామాలలో సంచరిస్తున్నారని, చిన్నపిల్లలను ఎత్తుకెళ్తున్నారని, శంకరపట్నం మండలం మెట్‌పల్లిలాంటి ప్రాంతంలో దొంగలు ఇప్పటికే హల్‌చల్ చేసారని చుట్టుపక్కల మండలాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్న తరుణంలో మంగళవారం రాత్రి హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో టోపిలు ధరించి, నుదుట లైట్లు అమర్చుకుని చేతుల్లో ఇనుపరాడ్లు పట్టుకుని గ్రామంలో పలువరి ఇండ్ల తలుపులను బాదిన సంఘటన చెల్పూర్ గ్రామ ప్రజలను తీవ్ర భయాందోళనలో పడేసింది. మంగళవారం రాత్రి గ్రామ చావడి సమీపాన ఒక కుటుంబంలో వ్యక్తి చనిపోగా, అర్ధరాత్రి 1.30నిమిషాల వరకు ఇదే గ్రామానికి చెందిన కొందరు యువకులు ఆ కుటుంబానికి ఓదార్పుగా ఉండి, 1.30ప్రాంతంలో మోటర్ సైకిల్‌పై గ్రామంలోని వారి ఇండ్లకు వెళ్ళిపోయారు. అరగంట దాటకా.. రెండు గంటల ప్రాంతంలో కనకం బిట్టు అనే యువకుడు బాత్రూం వెళ్లడానికి ఇంటి వెనుకాల ఉన్న బాత్రూం డోర్ తీసి బయట అడుగులు వేయడంతో ఒక్కసారిగా ఇద్దరు వ్యక్తులు ముందుకు దూసుకురావడంతో బిట్టు ఇంట్లోకి వెళ్లి క్షణకాలంలో డోర్ పెట్టుకున్నాడు. అప్పటికి మరో ఇద్దరు వ్యక్తులు ఇంటి వద్దకు వచ్చి రెండు డోర్లను కొద్దిసేపు కొట్టినట్లు బాధితుడు ప్రభాతవార్తకు తెలిపారు. వచ్చిన వారి చేతిలో కొక్కెంలాగా ఉన్న రాడ్లను గుర్తించి, తెలిసిన 4-5 మిత్రులకు ఆ రాత్రి ఫోన్‌లు చేయడంతో ఎనిమిది మంది మిత్రులు వచ్చారని, అప్పటికే పక్కింటి బంగ్లపైన పడుకున్న వాళ్లు మోకాలకు మాస్కులు వేసుకున్న నలుగురు వ్యక్తులను గుర్తించినట్లు తెలిసింది. కర్రలు ధరించిన వ్యక్తులు గ్రామంలో అరుపులు, కేకలు చేస్తూ రాత్రి 2.30గంటల నుండి 5గంటల వరకు గ్రామంలో అనేక వీదులు తిరిగినట్లు భాదితులు తెలిపారు. రాత్రి ఒంటి గంట ప్రాంతం నుండే బెస్తవాడ, గౌడవాడ ప్రాంతంలో కుక్కలు గంటలపాటు అరుపులు అరిచాయి. అక్కడి నుండి అగంతకులు తూర్పు వైపున ఉన్న హరిజనవాడకు వెళ్లినట్లు ప్రత్యేక్ష సాక్షులు తెలుపుతున్నారు. ఈ సంఘటనతో గ్రామంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి.

**గ్రామాలలో పోలీసుల పెట్రోలింగ్ శూన్యం..**

హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌తో పాటు జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం సబ్ డివిజన్ పరిధిలో చాలా కాలంగా రాత్రి వేళల్లో పోలీసుల పెట్రోలింగ్ కనుచూపు మేరలోనైన ఈరోజు వరకు కనిపియ్యలేదని పలు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ స్టేషన్‌లు ఉన్న మండల కేంద్రాలలో మాత్రమే పెట్రోలింగ్ అంత ఇంత జరుగుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని ఏ గ్రామానికి వెళ్లిన ప్రతి గ్రామంలో ఆ గ్రామ పోలీస్ అధికారి పేరు, ఆ అధికారి సెల్ నెంబర్ వంద దిక్కుల రాసి ఉంటుంది. ఆ పోలీస్ అధికారి మాత్రం ఆరు నెలలకు ఒకసారి అయిన ఆ గ్రామంలో అడుగుపెట్టిన పాపానలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 20రోజుల క్రితం చెల్పూర్ గ్రామానికి చెందిన దళిత వృద్ధుడు దొగ్గల సుందరయ్యను తోకలపల్లి మూలమలుపు వద్ద గుర్తు తెలియని వాహనం డీకొట్టి పోవడంతో కాళ్లు, చేతులు విరిగి, తలపగిలి చావుబ్రతుకుల మధ్య వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో బాధితుని కుమారులు దరఖాస్తు ఇచ్చినప్పటికి ఈరోజ వరకు ఎలాంటి చర్యలు లేవని సుందరయ్య కుటుంబీకులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. హుజురాబాద్ మండలంలోని అన్ని గ్రామాలలో దొంగల బెడదతో ప్రజలు భయంగుప్పిట్లో జీవిస్తున్న ఈ తరుణంలో పోలీస్ అధికారులు పెట్రోలింగ్ తీవ్రతరం చేయాలని పలు గ్రామాల ప్రజలు పోలీసులను చేతులెత్తి వేడుకుంటున్నారు.

## 33 కేవి/11కేవీ ట్రాన్స్ఫార్మరంను ప్రారంభించిన ఎస్సీ



ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలం లోని న్సానసానిపల్లి సబ్ స్టేషన్ లో ఆదివారం 33 కెవి/11 కేవీ అదనపు ట్రాన్స్ఫారంను ఎస్సీ గంగాధర్, డిఈ రాజ బ్రహ్మాచారి,ఏడిఈ శ్రీనివాస్, రవీందర్, గ్రామ సర్పంచ్ గంగిశెట్టి ప్రభాకర్ లు ప్రారంభించినారు అనంతరం సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ రైతుల వ్యవసాయ బావులకు గ్రామంలోని గృహాలకు లో వోల్టేజ్ ఉండకుండా ప్రజల సౌకర్యం కోసం అదనపు ట్రాన్స్ఫారం మంజూరు కి కృషి చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు పార్టీ మండల అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డికి గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈ మోహన్ నాయక్ గ్రామ పాలకవర్గం ఎలక్ట్రికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నందిమేడారం ఆసుపత్రి నూతన భవనం పరిశీలన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా ఆ స ు ప త్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ మంగళవారం నందిమేడారం ఆసుపత్రి నూతన భవనాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను కలియతిరిగిన ఆయన, ప్రభుత్వం నుంచి అందిన నూతన వైద్య పరికరాలను తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ.. నందిమేడారం ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ ఆసుపత్రిని అత్యంత త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రారంభోత్సవానికి కావాల్సిన అన్ని మౌలిక వసతులు, ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి రావడం వల్ల స్థానిక ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల పేరుతో మోసపోవద్దు

### జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల నియామకాల విషయంలో నిరుద్యోగులు, ఆశావహులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో కేవలం వారధి సొసైటీ ద్వారా మాత్రమే ఈ నియామకాలు పారదర్శకంగా జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దని సూచించారు. అర్హులైన అభ్యర్థులు కలెక్టరేట్‌లోని వారధి సొసైటీలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే, జిల్లా ఆసుపత్రి సిబ్బంది అందరూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



## పెద్దాపూర్ అభివృద్ధికి గ్రామసభ

జూలపల్లి,ప్రభాతవార్త:



గ్రామపంచాయతీలో నెలకొన్న ప్రజా సమస్యలపై చర్చ ద్వారానే అభివృద్ధి దిశగా అడుగులు వేస్తామని పెద్దపూర్ సర్పంచ్, జూలపల్లి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తొగరు శ్రీనివాస్ అన్నారు.ఈ మేరకు మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ సభలో గ్రామస్తులతో కలిసి గ్రామంలోని పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి,వాటి పరిష్కారానికి కీలక తీర్మానాలు చేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఆదాయం వ్యాయాల గురించి వివరించడం జరిగింది.వేసవి ని ద్రుష్టి లో ఉంచుకుని నీటి కొరత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి జాతర కు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేయాల్సిన ఏర్పాట్లు గ్రామంలో చేయాల్సిన అభివృద్ధి పనుల మీద ప్రజల సూచనల మేరకు చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెల్ల కనుకయ్య,వార్డు సభ్యులు నల్లాల లావణ్య,తీగల అశోక్ గౌడ్,పెసరు లచ్చయ్య,భైర మల్లమ్మ,షాహీన్, సంకెండ్ల శోభ,కళ్లెపెల్లి పోచాలు,కళ్లెపెల్లి స్వామి,కళ్ళేపెల్లి మహేందర్,పంచాయతీ కార్యదర్శి తీగల సతీష్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివప్రసాద్,సిసి రాధ,ఏఎన్ఎంలు, అంగన్వాడీలు,ఆశావర్కర్స్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ల కొరతపై సీపీఐ వినూత్న నిరసన



పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో వంట గ్యాస్ సిలిండర్ల కొరతను నిరసిస్తూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేక సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వానికి తెలిసేలా నాయకులు వస్తు మార్పిడి విధానాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు బాలసాని లెనిన్ గౌడ్, కళ్ళపెల్లి నవీన్ మాట్లాడుతూ.. జిల్లాలో గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని, సామాన్యులు వంట చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనలో భాగంగా నాయకులు కట్టెలు ఇచ్చి టీ, బిస్కెట్లు, వాటర్ బాటిళ్లను కొనుగోలు చేస్తూ వినూత్నంగా తమ నిరసనను చాటారు. గ్యాస్ సిలిండర్లు సకాలంలో అందకపోతే మళ్లీ పాత కాలం నాటి కట్టెల పొయ్యిలే గతి అవుతాయని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్యాస్ కొరతను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బెల్ట్ షాప్ నిర్వాహకులకు నోటీసులు జారీ



కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా

మ్తండలంలోని కిష్టంపేటలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను మూసివేయాలని సర్పంచ్ పురుషోత్తం భాగ్య రవి ఉపసర్పంచ్ కడెం మహేష్ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి వార్డు సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం బెల్ట్ షాప్ యజమానులకు నోటీసులు జారీ చేశారు 5 రోజుల్లోగా బెల్ట్ షాపులను మూసివేయాలని లేనియెడల 50 వేల రూపాయల జరిమానా విధిస్తామని నోటీసులో పేర్కొన్నారు

## విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఏప్రిల్ 8 నుండి సమ్మె

పెద్దపల్లి, ప్రభాతవార్త:



విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఏప్రిల్ 8 నుండి సమ్మెకు దిగుతామని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఏఇజెఏసి) ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ తూళ్ళ నాగరాజు హెచ్చరించారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిసన్, అన్ మ్యాన్డ్, పీస్ రేటు కార్మికుల సమస్యలపై తెలంగాణ జెన్ కో (టిజి జెన్ కో), ట్రాన్స్‌కో (టిజి ట్రాన్స్‌కో), ఎస్పీడిసిఎల్ (టిజి ఎస్పీడిసిఎల్), ఎన్పీడిసిఎల్ (టిజి ఎన్పీడిసిఎల్) సంస్థల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్లకు (సిఎండి) సమ్మె నోటీసు అందజేసినట్లు తెలిపారు. 25 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఇందులో భాగంగా ఈ నెల 26, 30 తేదీల్లో డివిజన్ కార్యాలయాల వద్ద ధర్నా, ఏప్రిల్ 2న సర్కిల్ కార్యాలయాల వద్ద వంటా వార్పు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఏప్రిల్ 7న ఛలో వరంగల్ల పేరిట ఎన్పీడిసిఎల్ (టిజి ఎన్పీడిసిఎల్) కార్యాలయం వద్ద మహా ధర్నా చేపడతామని, అప్పటికీ స్పందన లేకపోతే ఏప్రిల్ 8న ఉదయం 9 గంటల నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని స్పష్టం చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఈద

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా



మ్తండలంలోని గంగారం గ్రామపంచాయతీ ఉషనపల్లి గ్రామానికి చెందిన ముస్కు చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు మృతుడి కుటుంబాన్ని మంగళవారం మాజీ ఐ డి సి చైర్మన్ ఈద శంకర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తారుపల్లి మాజీ సర్పంచ్ బైరం రమేష్ కూస సతీష్ ఆవుల తిరుపతి మాజీ డైరెక్టర్ ముస్కు శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రకృతి మార్గంలో వ్యవసాయం.. రైతులకు మార్గనిర్దేశం.

. సుల్తానాబాద్,ప్రభాతవార్త:



మండలంలోని అల్లిపూర్ రైతు వేదికలో నిర్వహించిన నేచురల్ ఫార్మింగ్ అవగాహన కార్యక్రమంలో అధికారులు రైతులతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ సహజ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు. జిల్లా నోడల్ అధికారి కాంతారావు మాట్లాడుతూ,రసాయనాల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతులను అనుసరించడం ద్వారా ఖర్చులు తగ్గడంతో పాటు భూమి సారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ అధికారి పైడితల్లి, సహాయ వ్యవసాయ అధికారి రవితేజ రైతుల సందేహాలకు సమాధానాలు ఇస్తూ, సహజ సాగులో ఉపయోగించే జీవామృతం,ఘన జీవామృతం వంటి పద్ధతులను వివరించారు. పంటల నాణ్యత మెరుగుపడటంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులోకి వస్తుందని తెలిపారు.అల్లిపూర్ సర్పంచ్ సాయికిరణ్ మాట్లాడుతూ రైతులు సహజ వ్యవసాయాన్ని విస్తృతంగా అమలు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. మియ్యాపూర్ క్లస్టర్‌కు చెందిన చిన్నబొంకూరు,రెబల్ దేవిపల్లి గ్రామాల నుండి సుమారు 125 మంది రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కృషి సఖీలు స్వప్న, మంజుల సమన్వయంతో రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు, ఎన్ఎంఎన్ఎఫ్ కిట్లు, భూసార పరీక్ష కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి యంత్రాలు విడిభాగాలు కొనుగోళ్లలో భారీ అవినీతి ఆరోపణలు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

రామగిరి ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రానికి ఆర్థికంగా కీలకమైన సింగరేణి కాలరీస్ కంపెనీ సంస్థలో యంత్రాలు, విడిభాగాలు (స్పేర్ పార్ట్స్) కొనుగోళ్లలో పెద్ద మొత్తంలో అవినీతి జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి సీనియర్ నాయకుడు మోల్మూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం రామగిరి మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశము లో మాట్లాడుతూ కొందరు అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై మార్కెట్ ధరలకు మించి కొనుగోళ్లు జరిపి కంపెనీకి భారీ నష్టం కలిగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయనీ, ఈ అక్రమాల వల్ల ప్రభుత్వానికి మరియు ప్రజల సంపదకు నష్టం జరుగుతుండటంతో పాటు సంస్థ ప్రతిష్ట దెబ్బతింటోందనీ ఈ అంశంపై పూర్తిస్థాయి విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు ఈ నేపథ్యంలో, సంబంధిత ఆధారాలతో సింగరేణి సీఎండీ కి మరియు డైరెక్టర్ (పర్సనల్ అడ్మినిస్ట్రేషన్) కి అధికారిక ఫిర్యాదుసమర్పించనున్నట్లు అవసరమైతే విజిలెన్స్, యాంటీ కరప్షన్ బ్యూరో (తిదితీ) మరియు ఇతర సంబంధిత సంస్థలకు కూడా ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సింగరేణి సంస్థ పారదర్శకంగా, నిష్పాక్షికంగా పనిచేయాలని, కార్మికుల భవిష్యత్తు మరియు ప్రజల నమ్మకాన్ని కాపాడాలని బాధ్యులైన అధికారుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని , ఈ విషయం పైన కేంద్ర బొగ్గు గని శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు దృష్టికి తీసుకొని వెళ్తామని పేర్కొన్నారు.

## జేఎన్టీయూలో ఉత్సాహంగా కొనసాగుతున్న నేషనల్ గ్రీన్ కర్ప్స్



రామగిరి ప్రభాతవా

త్తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ నేషనల్ గ్రీన్ కర్ప్స్ కార్యక్రమాలు మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ బి విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపల్ ఎం. ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు ఉత్సాహంగాసాగుతున్నాయి. పది రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం నేచర్ క్యాంప్, విజిట్ వేస్ట్ మేనేజ్మెంట్, పేపర్ క్రాఫ్ట్ కార్యక్రమాలు జరిగాయి. వేస్ట్ మేనేజ్మెంట్ లో భాగంగా సింగరేణి సంస్థ ఆరి జి2 ఏరియాలోని పోతనకాలనీ సీవరేజ్ ట్రీట్ ప్లాంట్ ను సందర్శించారు. నేచర్ క్యాంపులో భాగంగా జూలపల్లిలోని ఒక ప్రైవేట్ ఫాము,తో పాటు గార్డెన్స్, కృషి విజ్ఞాన్ కేంద్రం తిలకించారు. కెవికెకు చెందిన సైంటిస్టులు విద్యార్థులకు పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకులు కావ్య, పింగిళి కృష్ణారెడ్డి, సాయి దీక్షిత్, వంశీకృష్ణ, శివకృష్ణ, అజ్మీర నరహరి, రాజేష్ కుమార్, శ్రీధర్, మహిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లెపల్లిలో ముస్లిం సోదర లకు రంజాన్ తోఫా పంపిణీ

మంథని రూరల్ ప్రభాతవార్త:

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మల్లెపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫాలను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వం మైనారిటీ సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి పండుగను ఆనందంగా జరుపుకునేలా సహాయం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామ పాలకవర్గ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా రత్నాపూర్ లో ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నపూర్ గ్రామం లో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా డప్పులు, జమిడికల వాయిద్యాలతో గౌడ కులస్తుల మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకుని ర్యాలీగా వెళ్లారు. స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు రూపాయలు 12,016 విరాళంగా అందించారు. గ్రామాన్ని దేవత చల్లగా చూడాలనీ కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం అధ్యక్షుడు నగునూరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కెక్కర్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు పబ్బ స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్,పబ్బ మొగిలి, కెక్కర్ల చిన్న సమ్మయ్య, నగునూరి శ్రీనివాస్, ముక్కెర కుమార్, పబ్బా వెంకటేష్, ముక్కెర ఓదెలు, కేక్కర్ల రాములు,శంకరయ్య, ముక్కెర చిన్న, కెక్కర్ల రాకేష్, కెక్కర్ల నగేష్, కెక్కర్ల శ్రీనివాసు, కెక్కర్ల సమ్మయ్య, ముక్కెర సారథి, దాసరి రామచంద్రం పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు - దరఖాస్తులకు ఆహ్వానం

మంథని రూరల్ ప్రభాతవార్త :

షెడ్యూల్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతి, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించి వారి ఆర్థిక పురోగతిని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నట్లు మంథని మండల అభివృద్ధి అధికారి శ్రీజ రెడ్డి (ఎంపీడీవో) తెలిపారు. రవాణా రంగం మరియు వ్యవసాయ అనుబంధ పథకాల కింద లబ్ధిదారులకు అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు ఆన్లైన్ లో బీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా ఈనెల 17 నుండి 24 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, పట్టాదారు పాస్‌బుక్ సదరం సర్టిఫికెట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. వ్యవసాయేతర పథకాల కోసం వయస్సు 21 నుండి 50 సంవత్సరాల మధ్య ఉండగా, వ్యవసాయ పథకాల కోసం 21 నుండి 60 సంవత్సరాల వరకు అనుమతించబడుతుంది. రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని తెలిపారు. ఈ పథకాల ద్వారా నిరుద్యోగ యువత స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగవచ్చని ఎంపీడీవో పేర్కొన్నారు. అర్హత కలిగిన యువతి, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురు అరెస్ట్

మంథని రూరల్ ప్రభాతవార్త :

మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని గడుదులగండి ప్రాంతంలో మంగళవారం పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో గంజాయి అక్రమ రవాణా కేసు వెలుగులోకి వచ్చింది. సబ్ ఇన్స్పెక్టర్ డి. రమేష్ ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు శివకుమార్, ఆదేశ్ కలిసి నిర్వహించిన తనిఖీలలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు నిందితుల వద్ద నుండి సుమారు 120 గ్రాముల గంజాయి, 2 మోటార్ సైకిళ్లు, 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. చందు సంతోష్ గోపాలపూర్, కోల శ్రావణ్ చింతకాని కాటారం, అల్లెం అరుణ్ చింతకాని కాటారం,నిందితులను అరెస్టు చేసి ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితులపై చట్టపరమైన చర్యలు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఇంట్లో దొంగతనం నిందితుడు అరెస్ట్

మంథని ప్రభాతవార్త :

మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి సుమారు 9.30 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తిరునాహరి రాజ మంథని, ఈ దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు. కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సబ్ ఇన్స్పెక్టర్ డి. రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుళ్లు అనిల్, శివకుమార్, నితిన్, రామకృష్ణ వంశీ సంయుక్తంగా నిర్వహించారు.

## మూడు విడతల్లో రైతు భరోసా నిధుల జమ మార్చి 25 లోపు కొత్త పట్టాదారులు వివరాలు నమోదు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో యాసంగి 2026 సీజన్‌కు సంబంధించి రైతు భరోసా నిధులను మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22న సిద్దిపేట జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిధులను విడుదల చేస్తారని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాకు సంబంధించి మొత్తం 1,51,300 మంది రైతుల ఖాతాల్లో 162 కోట్ల 52 లక్షల రూపాయలను ఏప్రిల్ నెలాఖరు నాటికి పూర్తిస్థాయిలో జమ చేస్తామని వివరించారు. ఫిబ్రవరి 28 నాటికి పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులందరికీ ఈ పథకం వర్తిస్తుందని, కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన వారు మార్చి 25 లోపు తమ బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు.

## షెడ్యూల్ కులాల స్వయం ఉపాధికి మార్చి 24న దరఖాస్తు

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని షెడ్యూలు కులాలకు చెందిన నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి పథకాల కోసం 24 మార్చి 2026 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో వి అనిల్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని షెడ్యూలు కులాలకు సంబంధించిన నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాల కోసం 17 మార్చి నుండి 24 మార్చి 2026 చివరి తేదీన దరఖాస్తు చేసుకోవాలని. రవాణా రంగానికి. 1)ఎలక్ట్రికల్ టూవీలర్ 2)ఎలక్ట్రికల్ త్రీ వీలర్. వ్యవసాయ రంగానికి. 1) సోలార్ యూనివర్స్ పంపు కంట్రోలర్ మరియు వ్యవసాయ రంగా విభాగం. దరఖాస్తు ఫారంతో జతపరచవలసినవి ఆధార్ కార్డు, రేషన్ కార్డు కులం, ఆదాయం సర్టిఫికెట్లు, వయసు వ్యవసాయేతర పథకముకు 21 నుండి 50 సంవత్సరాలు, వ్యవసాయ పథకం కు 21 నుండి 60సంవత్సరాలు, శాశ్వత డ్రైవింగ్ లైసెన్సు, పట్టాదారు పాసు బుక్కు, సదరన్ సర్టిఫికెట్, పాస్ ఫోటో సైజ్ ఫోటో సర్టిఫికెట్లు జిరాక్స్ తో జతపరిచి మార్చి 24న ఆన్లైన్లో అప్లై చేయాలని ఎంపీడీవో అనిల్ రెడ్డి తెలిపారు

## కొత్తగా పట్టా పొందిన రైతులు రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలి

రామగిరి ప్రభాతవార్త



కొత్తగా భూభారతి ద్వారా 28 2 2026 తేదీ వరకు భూమి రిజిస్ట్రేషన్ అయి పట్టా పాసు బుక్ పొందిన రైతులు కొత్తగా రైతు భరోసా కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలోతెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి రైతు భరోసా దరఖాస్తు ఫారం పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, బ్యాంకు బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ జతచేసి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ఇవ్వాలని, అదేవిధంగా ఎవరైనా రైతు సోదరులు వారి యొక్క బ్యాంకు ఖాతాను మార్పు చేయదలచుకున్న రైతు సోదరులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల్ని సంప్రదించాలని అలాగేగతంలో రైతు భరోసా పొందిన రైతు సోదరులు మరల దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని పేర్కొన్నారు.

## రైతు భరోసా కోసం దరఖాస్తులు చేసుకోండి

మంథని ప్రభాతవార్త:



రైతు భరోసా దరఖాస్తుకు ఈనెల 25 చివరి తేదీ అని మండల వ్యవసాయ అధికారి డాక్టర్ నవ్య తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం (యాసంగి 202526) కింద కొత్త దరఖాస్తులు, బ్యాంక్ వివరాల అప్‌డేట్ కోసం అవకాశం కల్పించిందని వెల్లడించారు. 28 ఫిబ్రవరి 2026 వరకు కొత్త పట్టాదారు పాస్ బుక్ వచ్చిన రైతులు, ఇప్పటి వరకు ఈ పథకం పొందని అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు తమ దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్ బుక్ కాపీ, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ మొదటి పేజీ లేదా క్యాన్సిల్డ్ చెక్, మొబైల్ నంబర్ జత చేయాలని పేర్కొన్నారు. మండలంలోని రైతు వేదికల్లో అందుబాటులో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారుల (ఏఈఓ) వద్ద ఈ నెల 25 లోపు వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రయోజనం పొందాలని వివరించారు.

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

తుర్కపల్లి, మార్చి 17 ప్రభాతవార్త



అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ అన్నారు. మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్ళనివ్వడంతో గ్రామపంచాయతీ కార్మికుల గౌరవాధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ ను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మిక సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేత



తుర్కపల్లి, మార్చి 17 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం తరఫున ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్టును ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి ,సర్పంచులు సోముల వెంకటేశం ,బొత్త రాములు, నాయకులు ధోనికన వెంకటేష్ యాదవ్ , బాలు యాదవ్ ,వార్డు సభ్యులు, ఆర్ ఐ జహంగీర్, సీనియర్ అసిస్టెంట్ సలీం, కార్యాలయ సిబ్బంది, మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఎస్టి హాస్టల్లో ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

జనగామ రూరల్, మార్చి 17 ప్రభాతవార్త:

జనగామ మండలం శామీర్ పేట గ్రామంలోని ఎస్టీ బాలికల హాస్టల్ ను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్ సందర్శించి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పిల్లలకు పెట్టె మెనూ, స్టాక్ రిజిస్టర్ తో పాటు కిచెన్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వార్డెన్ ను వివరాలడిగి తెలుసుకున్నారు. పేద విద్యార్థులకు అందాల్సిన ప్రతి ఒక్కటి అందించాలని, ఈ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో జనగామ ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి, ఆర్ ఐ వెంకటేశ్వర్లు, షామీర్పేట గ్రామ సర్పంచ్ గణిపాక వనిత మహేందర్ పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం బాలరాజుపల్లి గ్రామ ఉపసర్పంచ్ కోరుకంటి



హరికిషన్ నిత్య డయాగ్నొస్టిక్ సెంటర్ పెద్దపల్లి ఆధ్వర్యంలో జూలపల్లి పోలీస్ స్టేషన్ లోని పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి రక్త పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ హరికిషన్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కష్టపడే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్య సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కఠిన మైన విధుల్లో నిమగ్నమై ఉండటం వలన సాధారణ వ్యాయమానికి కూడ సమయం దొరకకపోవడం గుర్తించామన్నారు.సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని పోలీసు సిబ్బందికి అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాము.అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిత్య డయాగ్నొస్టిక్ యాజమాన్యానికి జూలపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్. సనత్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు.ఈ కార్యక్రమంలో డయాగ్నొస్టిక్ సెంటర్ డాక్టర్ వెలిశాల అశోక్,మంథని మహేందర్,అడువాల తిరుపతి,రాకేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

తుర్కపల్లి, మార్చి 17 ప్రభాతవార్త

సమగ్ర కార్యచరణ ప్రణాళిక 2025 26 సంవత్సరమునకు తెలంగాణ జిల్లా షెడ్యూలు కులాల సేవ సహకార అభివృద్ధి సంఘం కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా మండలముకు 190 యూనిట్లకు 382 లక్షలు మంజూరు కాబడినవని, అట్టి 190 యూనిట్ల కోసం తుర్కపల్లి మండలంలోని షెడ్యూలు కులాల లోన్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు. ఈనెల 17 నుండి 24 తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని పూర్తిచేసిన దరఖాస్తును అర్జీదారుడు డౌన్లోడ్ చేసుకుని సంబంధిత పత్రాలను జతపరిచి కార్యాలయంలో అందజేయాలని కోరారు. జత చేయవలసిన ధ్రువ పత్రాలు ఆన్లైన్ దరఖాస్తు ఫారం ,ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రము, కులం ధ్రువీకరణ పత్రము, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, సోలార్ యూనిట్ కోసం బోరుబావిలో నీరు కలిగి ఉన్న ధ్రువీకరణ పత్రం కు సంబంధించిన గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారా జారీ చేయబడిన పత్రం, పట్టాదారు పాస్ పుస్తకం సదరం సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో అందజేయాలన్నారు

## విద్యుత్తు ద్విచక్ర, త్రిచక్ర వాహనాలకు దరఖాస్తుల స్వీకరణ

మోటకొండూర్, మార్చి 17, ప్రభాతవార్త:

షెడ్యూల్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు, వ్యవసాయ దారులు 2025 26 ఆర్థిక సంవత్సరమునకు గాను ఎస్సీ యాక్షన్ ప్లాన్ పథకం కింద విద్యుత్తు ద్విచక్ర త్రిచక్ర వాహనాలు, సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్, వ్యవసాయ సంబంధిత పరికరములకు సంబంధించి అర్హులైన ఎస్సీ అభ్యర్థుల నుండి ఈనెల 17 నుండి 24 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎం పీ డీ వో ఇందిర తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్లైన్లో దరఖాస్తు చేసిన అనంతరం దరఖాస్తు ఫారంతో పాటు సంబం ధిత పత్రాలను ఎంపీ డీవో కార్యాలయంలో అందజేయాలని తెలి పారు.అభ్యర్థులు వార్షిక ఆదాయం 1,50,000 లోపు ఉండాలని రవాణా పథకాలకు 01/07/ 2025 నాటికి 21 సంవత్సరం నిండి 50 సంవత్సరాల లోపు ఉండాలని,వ్యవసాయ ఆధారిత పరికరాల కోసం 01/07/2026 నాటికి 60 సంవత్స రాలు లోపు ఉండాలని, సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ పథకమునకు కనీసం 2 ఎకరాల భూమి, బోరు, బావి నీరు కలిగి ఉండాలని తెలిపారు. దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు ,రేషన్ కార్డ్ ,ఆదాయ ధ్రువీక రణ పత్రం, కుల ధ్రువీ కరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, సోలార్ యూనిటీ కొరకు పంచాయతీ కార్యదర్శి జారీచేసిన బోరు బావి నీటి ధృవీకరణపత్రం ,పట్టాదారు పాస్ పాస్ పుస్తకం ,వికలాంగు లై నచో సదరన్ సర్టిఫి కెట్ జతచేయాలని తెలిపారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

తుర్కపల్లి ,మార్చి 17 ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆస్తులపై అనవసర ఆంక్షలు విధించడం అన్యాయమని అన్నారు. 22 ఏ జాబితాలో ఇండ్ల స్థలాలను చేర్చడం వల్ల సాధారణ ప్రజలు తమ ఆస్తులను వినియోగించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మి నారాయణ, సీనియర్ నాయకులు యట పెంటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లా నర్సింహ యాదవ్, జిల్లా నాయకులు భానోత్ శత్రు నాయక్, దానబోయి సత్యనారాయణ, మోత్కుపల్లి బిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి భినారం కనకయ్య, ఎదుముళ్ళ ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు ఆకుల భాస్కర్, వార్డ్ మెంబర్ బత్తుల అనిల్, గుండెబోయిన మల్లేశం, ఎషబోయిన నాగరాజు, పరమేశ్, దీపక్ రెడ్డి, కసిరబోయిన గోపాల్, మహేందర్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

కోదాడ టౌన్ మార్చి 17 ప్రభాతవార్త



సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని కోదాడ పోలీసులకు జిల్లా ఎస్పీ నర్సింహ సూచించారు. కోదాడ పట్టణంలోని పోలీస్ స్టేషన్ను మంగళవారం తనిఖీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల చైతన్య అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రమాణాలు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. తనిఖీలో భాగంగా పట్టణ పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు ఫిర్యాదుల వివరాలు కేసుల దర్యాప్తు కమ్యూనిటీ కార్యక్రమాలు సీసీటీవీల నిర్వహణ స్టేషన్ పరిసర ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు. కేసులు పెండింగ్ లో ఉంచకుండా పనిచేయాలని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. ఎస్పీ వెంట కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి పట్టణ సీఐ శివశంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మూడు ఇసుక డంపులు సీజ్

అనంతగిరి మార్చి 17 ప్రభాత వార్త:



మండలంలోని పాలవరం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన మూడు ఇసుక డంపులను రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట నగేష్ గుర్తించి సీజ్ చేసినట్లు మండల తహసీల్దార్ తెలిపారు. పట్టుకున్న ఇసుక సుమారు 43 ట్రిప్పుల వరకు ఉంటుందని తెలిపారు.సీజ్ చేసిన ఇసుక డంపులను గ్రామ పంచాయితీకి అప్పగించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా తహసీల్దార్ హిమ బిందు మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ అనుమతులతో ఇసుక రవాణా చేయాలని సూచించారు.

## ఆంజనేయ స్వామికి ఆకు పూజ

యాదగిరిగుట్ట మార్చ్ 17 (ప్రభాతవార్త ):



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో మంగళ వారం కావున క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి తమలపాకులతో పత్ర పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి మన్యుసూక్తం పారాయణంతో పంచామృతాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం స్వామివారికి వాడమాలను, పట్టు వస్త్రాలను ధరింపజేశారు. వివిధ రకాల పుష్ప మాలికలతో శోభాయమానంగా అలంకారం చేసి స్వామివారికి చందనం అలంకరించారు. అనంతరం స్వామివారికి ఆంజనేయ స్వామి అష్టోత్తరంతో పూజలు నిర్వహించి హారతినిచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం చేశారు. ఈ సందర్భంగా భక్తులు విష్ణు పుష్కరిణి లో పుణ్య స్థానాలు ఆచరించి స్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు. ఆకు పూజలో భక్తులు మరియు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొనియున్నారు.... ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన మున్సిపల్ చైర్మన్ మల్లన్న

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మంగళవారం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని న్యాయస్థానంలో జిల్లా జడ్జిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట ఏజీపీ ఉప్పు రాజు, 3వ వార్డు కౌన్సిలర్ మోలుగురి కమల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జిల్లాలోని పలు అంశాలపై కొద్దిసేపు చర్చించుకున్నారు.